
2వ...

# ఇళ్ల నిర్మాణంలో యాదాద్రి జిల్లా రాష్ట్రంలోనే టాప్


గృహ నిర్మాణ శాఖ పీడికి ప్రశంస పత్రం

అధికార యంత్రాంగాన్ని అభినందించిన జిల్లా కలెక్టర్

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 29, ఆగష్టు 2025 16 పేజీలు



# కుండపోత వాన

## పొంగి పొర్లుతున్న వాగులు.. వంకలు



2 లో..

ప్రభాతవార్త - భువనగిరి : గత రెండు రోజులుగా జిల్లాలో కుండ పోత వర్షాలు కురుస్తుండటంతో వాగులు.. వంకలు పొంగి పొర్లుతున్నాయి. వరుణ దేవుడు కరుణించడంతో జిల్లాలో బుధవారం రాత్రి భారీ వర్షం కురియడంతో వాగులు, వంకలు ప్రవహించడంతో పాటు జిల్లాలో చెరువులు, కుంటలు నిండుకుండల్లా కలకలాడుతున్నాయి. ప్రధానంగా మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తుండటంతో సంగెం లో లెవల్ బ్రిడ్జి వద్ద ప్రత్యేక బారికేడ్లను ఏర్పాటు చేసి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు ప్రజలను అప్రమత్తం చేశారు. వలిగొండ-భువనగిరి మధ్య చెరువులు కుంటలు నిండి వరద నీరు భారీ స్థాయిలో ప్రవహించడంతో రవాణా వ్యవస్థ స్తంభించింది. బీబీనగర్ మండలం గుర్రాలదండి రోడ్డు కుండిపోవడంతో ఆ దారిన వెళ్లే ప్రజలు తీవ్ర అసౌకర్యాలకు గురయ్యారు.

జలదిగ్బంధనంలో వలిగొండ రహదారి

ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీనది

నిండు కుండల్లా చెరువులు.. కుంటలు

అప్రమత్తమైన అధికార యంత్రాంగం..

ఊపిరి పీల్చుకున్న ప్రజలు



2 లో..




# సాదాబైనామాల సమస్యకు మోక్షం

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట) : రెవెన్యూ వ్యవస్థలో వినూత్న సంస్కరణలు, మార్పులు రాక ముందు సాదా బైనామాలకు ప్రాధాన్యత ఇచ్చే వారు. పట్టాదారు పాస్ పుస్తకాలు, ధరణి, భూభారతి తదితర పోర్టర్లు లేకముందు తెల్ల కాగితాల మీద, అగ్రిమెంట్ల మీద భూముల కొనుగోలు, అమ్మకాలు రాసుకునేవారు. వాటి ప్రకారం భూమి యాజమాన్య హక్కురైతులు పొందారు. అందుకు అనుగుణంగా సాగు చేసుకుంటూ పల సాయం పొందారు. రాను రాను రెవెన్యూ వ్యవస్థలో కొత్త సంస్కరణలు రావడంతో సాదా బైనామాల సమస్య పక్కకు నెట్టి

క్రమబద్ధీకరణకు అనుమతిచ్చిన కోర్టు

ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న రైతులు

భారీ సంఖ్యలో దరఖాస్తులు

రాష్ట్రంలో ఇప్పటివరకు 13 సార్లు సాదా బైనామాల క్రమబద్ధీకరణ

హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

గత ఐదు సంవత్సరాలుగా సాదా బైనామాల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. గత ప్రభుత్వాలు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం



2వ పేజీలో..

# సాగర్‌ను సందర్శించిన.. 23 దేశాల ప్రతినిధులు

నాగార్జునసాగర్: ప్రభాతవార్త ఆగష్టు 28

అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను బుధవారం నాడు 23 దేశాలకు చెందిన 27 మంది ప్రతినిధులు సందర్శించారు. నేపాల్ శ్రీలంక, రష్యా, వియత్నాం ,జింబాబ్వే, నైజీరియా, ఎతోపియా, సౌత్ సూడాన్, టాన్జేనియా, జమైకా, జోర్డాన్ మొదలగు 23 దేశాల ప్రతినిధులు ఈ నెల 15వ తేదీ నుండి హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో వీరు వివిధ రంగాలలో నూతన ఆవిష్కరణలు అభివృద్ధి అనే అంశంపై శిక్షణ పొందుతున్నారు.

# నిధులివ్వరు

భువనగిరి, ప్రభాతవార్త

దశాబ్ద కాలం గడిచిపోతున్న నృసింహసాగర్ రిజర్వాయర్ దశ ,దిశ మాత్రం తిరగడం లేదు .పనులుప్రారంభమై ఏళ్లు గడిచిపోతున్న ప్రాజెక్టునిర్మాణానికి భూములిచ్చిన రైతులు

తొలగని నిర్వాసితుల బాధలు

బీఎన్ తిమ్మాపూర్ నిర్వాసితులందరికీ అందని పరిహారం

పరిహారం చెల్లిస్తేనే ఊరును ఖాళీచేస్తాం



2వ పేజీలో..

# సాదా బైనామాల సమస్యకు మోక్షం

**(మొదటి పేజీ తరువాయి..)**

దరఖాస్తులు చేసుకోవాలంటే రైతులు మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్నారు. పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న క్రమంలో హైకోర్టులో దాఖలైన పిటీషన్ కొట్టివేస్తూ సాదా బైనామాల క్రమబద్ధీకరణకు హైకోర్టు లైన్ క్లియర్ చేయడంతో రైతులు హర్ష వ్యక్తం చేస్తున్నారు. సాదా బైనమాల క్రమబద్ధీకరణ నిమిత్తం ప్రభుత్వం 2020 అక్టోబర్ 12న జారీ చేసిన జీవో నెంబర్ 112 ను సవాల్ చేస్తూ రాష్ట్రానికి చెందిన ఒక రైతు హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీంతో సాదా బైనమాల క్రమబద్ధీకరణ ఆపాలని కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో భూభారతి చట్టం 2025 లో అమల్లోకి వచ్చిన నేపథ్యంలో పిల్ చెల్లదని కోర్టులో వాదించారు. కొత్త చట్టం వచ్చిన నేపథ్యంలో 2020లో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు రద్దు చేయాలని కోరారు. వాదనలు జరిగిన అనంతరం కోర్టు ఇచ్చిన స్టేను ఎత్తి వేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో సన్న చిన్న కారు రైతులకు ఎంతో ప్రయోజనం కలగనుంది. రాష్ట్రంలో ఇప్పటివరకు 13 సార్లు సాదా బైనామాల క్రమబద్ధీకరణ జరిగింది. మొదటిసారిగా 1989లో జీవో నెంబర్ 570 ప్రకారం క్రమబద్ధీకరణ చేశారు. 2017లో 13 వ సారీ సెక్షన్ 5ఏకు సవరణ ద్వారా క్రమబద్ధీకరణ జరిగింది. 2020 జీవో 121 ప్రకారం ఇప్పుడు ప్రక్రియ పూర్తికానుంది. ఇది ఇలా ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సాదా బై నామాలకు సంబంధించి 1,60,263 దరఖాస్తులు ప్రస్తుతం పెండింగ్ లో ఉన్నాయి. ధరణి పోర్టల్ ద్వారా సమస్య పరిష్కారం కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడ్డారు. భూభారతి వచ్చిన తర్వాత మోక్షం కలుగుతుందని ఆశించారు. కోర్టు ఆదేశాలతో సమస్య పరిష్కారానికి మోక్షం కలుగుతుంది. సూర్యాపేట జిల్లాలో 45, 219 దరఖాస్తులు, నల్గొండ జిల్లాలో 82, 134 దరఖాస్తులు యాదాద్రి భువనగిరి జిల్లాలో 32,910 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. ఐదు సంవత్సరాలుగా రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. ఇక కోర్టు తీర్పుతో క్రమబద్ధీకరణ జరుగుతుందని నమ్మకం రైతుల్లో ఏర్పడింది. జూన్ రెండు నుంచి రాష్ట్రంలో భూభారతి చట్టం పూర్తిస్థాయిలో అమలు జరుగుతున్న సంగతి తెలిసిందే. 2014 జూన్ రెండులోపు సాదా బైనామాల ద్వారా కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్లు చేసుకోలేని వారి భూములను రెవెన్యూ భూ దస్త్రాల ప్రక్షాళన చేసి పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేసేందుకు ప్రభుత్వము 2020 అక్టోబర్ 1 నుండి 31 వరకు అవకాశం కల్పించింది. ఆ తర్వాత గడువు నవంబర్ 10 వరకు పొడిగించింది. మీసేవ కేంద్రాల ద్వారా స్వీకరించారు. 2020 అక్టోబర్ 24న అప్పటి ప్రభుత్వము ధరణి పోర్టల్ ప్రవేశ పెట్టడంతో సాదా బైనామాల దరఖాస్తులు పరిష్కారం కాలేదు. ధరణిలో పలు సమస్యలు ఏర్పడడంతో ఆరోపణలు వచ్చాయి. భూభారతితో సమస్యలన్నీ తీరుతాయని రైతులు ఆశించారు. ప్రస్తుతం కోర్టు తీర్పుతో సాదా బైనామాల సమస్యకు మోక్షం కలగనుంది. రాష్ట్రంలో 9.26 లక్షల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నట్లు అధికారులు పేర్కొంటు న్నారు. ప్రక్రియను ప్రారంభిస్తే సాదా బై నామాల సమస్య పరిష్కారానికి 6 నెలలు పట్టే అవకాశం ఉంది. భూభారతి చట్టం అమల్లో ఉన్నందున ఆర్ ఓ ఆర్ చట్టం ప్రకారం ఈ దరఖాస్తులను పరిష్కరించాలి. ముందుగా ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలి. ఆ తర్వాత భూమిని అమ్మిన వారికి ఆర్డిఓ నోటీసులు జారీ చేస్తారు. నోటీసులు అనంతరం క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు.

సాదా బైనమాలపై రాసుకున్న లావాదేవీలు సరైనదా కాదా చుట్టుపక్కల రైతుల అభిప్రాయాలను కూడా తెలుసుకుంటారు. వాస్తవమని తేలితే ప్రత్యేక ఆర్డరు ఇచ్చి రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంపు డ్యూటీ కట్టి క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పిస్తారు. గతంలో సాదా బైనామాల క్రమబద్ధీకరణ ఉచితంగా చేసేవారు. భూభారతి చట్టంలో మార్చిన నిబంధన ప్రకారం స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ ఫీజు కట్టాలి. హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారము 2020లో దరఖాస్తు చేసుకొని పెండింగు లో ఉన్న దరఖాస్తులను మాత్రమే క్రమబద్ధీకరిస్తారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 13 సార్లు సాదా బైనామాల క్రమబద్ధీకరణ జరిగింది. 14వ సారీ జారీ చేసిన సాదా బైనమాల ప్రక్రియ నిలిచిపోయి కోర్టు తీర్పుతో మోక్షం కలగనుంది. ఇక దీని తర్వాత సాదాబై నామాల క్రమబద్ధీకరణకు అవకాశం ఉండదు. భూభారతి చట్టంలో స్పష్టంగా పొందుపరిచారు. 2020లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించిన తర్వాత తిరిగి సాదా బై నామాల దరఖాస్తులను తీసుకునే అవకాశం లేదు. ఒకవేళ క్రమబద్ధీకరించాలంటే చట్టాన్ని సవరించాల్సి ఉంది.

కోర్టు నిర్ణయాన్ని రెవెన్యూ శాఖ అధికారులు స్వాగతిస్తున్నారు. ఎంతోకాలంగా రైతులు సమస్య పరిష్కారానికి ఎదురుచూస్తున్నందున కోర్టు తీర్పు రైతులకు ఎంతో ప్రయోజనాన్ని కలిగిస్తుందని అన్నారు. కాగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోర్టు తీర్పు పట్ల హర్షం ప్రకటించారు. రైతుల కల సాకారం అవుతుందన్నారు. సాధ్యమైనంత తొందరలో సాదా బై నామాల సమస్య పరిష్కారానికి కృషి చేసేందుకు ప్రభుత్వం కంకణం కట్టుకుంద న్నారు. కోర్టు తీర్పుతో సమస్యకు మోక్షం కలిగిందన్నారు.

# నిధులివ్వరు

**(మొదటి పేజీ తరువాయి..)**

మాత్రంపరిహారం కోసం చెప్పులు అరిగేలా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు.ఇదే విషయంపై అధికారులను అడిగితే సరియైన సమాధానం చెప్పకుండా దాటవేసి ధోరణిలో అవలంబిస్తున్నారే తప్ప తమ గోడు పట్టించుకునే నాధుడే కరువయ్యారని నిర్వాసితులు వాపోతున్నారు. రిజర్వాయర్ నిర్మాణానికి కోట్లాది రూపాయల వ్యయాన్ని వెచ్చించిన రిజర్వాయర్ నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతుల గో డును తీర్చడానికి అధికారులు కనికరం చూపడం లేదు . వాస్తవంగా యాదాద్రి భువనగిరి జిల్లా సాగునీరు లేక ఎడారిగా మారిన ప్రాంతాన్ని తీర్చిదిద్దాలనే మహోన్నత లక్ష్యంతో 2009 సంవత్సరంలో అప్పటి పాలకులు ఈ రిజర్వాయర్ నిర్మాణానికి అంకురార్పణ చేశారు. ఏండ్లు గడిచిపోతున్న నేటికీ రిజర్వాయర్ నిర్వాసితులకు పరిహారం చెల్లించడానికి తాత్సారం జరుగుతూనే ఉంది . ఈ రిజర్వాయర్ కింద ఉన్న బిఎన్ తిమ్మాపురం ప్రజానికం గ్రామాన్ని ఖాళీ చేస్తే తప్ప రిజర్వాయర్ లోకి నీటిని విడుదల చేయడం కుదరని పరిస్థితి నెలకొన్న పరిహారం చెల్లింపు వైపు పాలకులు పూర్తిస్థాయిలో దృష్టి సాధించలేకపోతున్న తీరు పట్ల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.లంటే బీఎన్ తిమ్మాపురం గ్రామాన్ని ఖాళీ చేయించాలి. నిర్వాసితులందరికీ పరిహారం చెల్లిస్తే తఊరిని ఖాళీ చేయించే పరిస్థితి లేదు.రూ.79 కోట్లు పెండింగ్..కాళేశ్వరం ప్రాజెక్టు 16వ ప్యాకేజీలో భువనగిరి మండలం బస్వాపురం వద్ద నృసింహసాగర్ సాగర్‌రిజర్వాయర్ నిర్మిస్తున్నారు.11.39 టీఎంసీలతోరిజర్వాయర్



నిర్మాణం చేపట్టారు. ఇందుకోసంభువనగిరి మండలం బస్వాపురం వద్దనిర్మించిన నృసింహసాగర్ రిజర్వాయర్ నిర్మాణంతోబీఎన్ తిమ్మాపూర్ లక్ష్మీ నాయక్ తండ చందు నాయక్ తండాలు ముంపుకు గురవుతాయి రిజర్వాయర్ లోకి జలాశయాలను వదలాలంటే బి ఎన్ తిమ్మాపురం గ్రామ ప్రజానీకం మొత్తాన్ని ఖాళీ చేయించాల్సిందే. వాస్తవంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద రిజర్వాయర్ నిర్మాణంతో ముంపు గురయ్యే బి ఎన్ తిమ్మాపురం ప్రజలకు 262.79 కోట్లు చెల్లించాల్సి ఉండగా ఇప్పటివరకు 164 కోట్లు మాత్రమే చెల్లించడంతో మరో 98.79 కోట్లు చెల్లించాల్సి ఉంది. అదే లక్ష్మి నాయక్ తండాలో 64.38 కోట్లు చెల్లించాల్సి ఉండగా నయాపైసా చెల్లించలేదు. అదే చందు నాయక్ తండాలో సైతం 55 . 53 కోట్ల నిధులను పరిహారం కింద చెల్లించాల్సి ఉండగా ఇప్పటి వారికి రూపాయి బిళ్ళ బాధితులకు చెల్లించిన దాఖలాలు లేవు .భూ సేకరణలో మరో 398 కోట్లు బకాయిలు..ఈ రిజర్వాయర్ కింద చేపట్టిన భూసేకరణకు బాధిత రైతులకు 762.91 కోట్ల నిధులను పరిహారంగా చెల్లించాల్సిందిగా ఇప్పటివరకు 364.24 కోట్లు మాత్రమే చెల్లించారు నిధులలేమిటో మరో 398.67 కోట్ల చెల్లింపులు నిలిచిపోయాయి.,లక్ష 88 వేల500 ఎకరాలకు సాగుభూమి సేద్యంలోకి..ఈ రిజర్వాయర్ నిర్మాణం సకాలంలో పూర్తి అయితే యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో మునుగోడు, భువనగిరి ,ఆలేరు నకిరేకల్ నియోజకవర్గం పరిధిలోని గ్రామాల్లో సుమారుగా 1లక్ష,88 వేల500 ఎకరాల సాగుభూమి విస్తీర్ణంలోకి రానున్నట్లు అధికారులు అంచనా వేశారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ 16వ ప్యాకేజీలో భాగంగా11.39 టీఎంసీల సామర్థంతో జిల్లాలో బస్వాపూర్ ప్రాజెక్టుచేపట్టారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.1652.26 కోట్లుకేటాయించింది.ఇప్పటి వరకు రూ.1557.69 కోట్ల పనులు పూర్తయ్యాయి.మొత్తం జలాశయం, ఎగువ, దిగువ కాల్వలు నిర్మించేందుకు5,891 ఎకరాల భూసేకరణ చేపట్టారు. బియ్యం తిమ్మాపురం నిర్వాసితుల కోసం సర్వేనెంబర్ 12 హుస్నాబాద్ రెవిన్యూ శివారు సర్వేనెంబర్ 107 లో ఇళ్ల స్థలాలను కేటాయించారు అదే లక్ష్మీ నాయక్ తండ, చొక్ల నాయక్ తండ నిర్వాసితుల కోసం యాదగిరిగుట్ట మండలం దాతరపల్లి రెవెన్యూ శివారులో స్థలాలను కేటాయించారు. కాగాగ్రామకంఠం కింద వాస్తవంగారూ. 109 కోట్ల పరిహారం చెల్లించాల్సి ఉంది . ఇందులో కేవలం రూ.30 కోట్లు మాత్రమేచెల్లించారు. ఇంకా రూ.79 కోట్లు పెండింగ్ లోనే ఉన్నాయి.నిర్వాసితుల గోడు....మాకు పూర్తి పరిహారం అందకపోతే మేముఊరు ఖాళీ చేయం. మా ఇళ్లు, భూములు అన్నీమునిగి పోతున్నాయి. కనీసం పునరావాసం కోసండబ్బు ఇవ్వకపోతే మేము ఎక్కడికి వెళ్ళాలి?" అనిబాధితులు ప్రశ్నిస్తున్నారు.కొందరు ఇప్పటికే కొత్త ఇళ్ల నిర్మాణంప్రారం భించాలనుకున్నారు కానీ డబ్బులు రాకపనులు ఆగిపోయాయి. అధికారులను అడిగితే నేడు రేపు అంటున్నారు కానీ అసలు పరిష్కారం నోచుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు.



# కుండపోత వర్షాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

బొమ్మళరామారం మండలం మర్యాల చెరువకు బుంగపడటంతో నీరు ఉదృతంగా ప్రవహించింది. ప్రధానంగా జిల్లాలో రాజాపేట, తుర్కపల్లి, బొమ్మలరామారం, యాదగిరిగుట్ట, బీబీనగర్, భునవగిరి, ఆత్మకూర్, మోటకొండూరు, వలిగొండ, రామన్నపేట మండలాల పరిధిలోని చెరువులు, కుంటలు నిండి అలుగు పోస్తున్నాయి. కుండపోతలుగా కురిసిన భారీ వర్షాలతో ఆలేరు నుంచి ప్రవహించే బిక్కేరువాగు ఉదృతంగా ప్రవహిస్తుంది. ఎక్కడా ఎటువంటి ప్రాణనష్టం జరుగకుండా జిల్లా కలెక్టర్ అధికార యంత్రాంగానికి మార్గదర్శకలు, సూచనలు, సలహాలు చేయడంతో క్షేత్ర స్థాయి అధికారులు అప్రమత్తమయ్యారు. లో లెవల్ బ్రిడ్జీల వద్ద ప్రజలు రవాణా చేయకుండా స్థానిక పోలీసు అదికార యంత్రాంగం బారికేట్లను ఏర్పాటు చేసి ప్రత్యామ్నయ మర్గాల ద్వారా రావాణా చేసేలా చర్యలు తీసుకున్నారు. ఎక్కడా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఉదృతంగా ప్రహిస్తున్న బిక్కేరు వాగును ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదవ్ గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఇళ్ల నిర్మాణంలో యాదాద్రి జిల్లా రాష్ట్రంలోనే టాప్

భువనగిరి, ఆగస్టు **28** ప్రభాతవార్త



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా రాష్ట్ర స్థాయిలో ముందు వరుసలో నిలిచింది. నిరుపేదలకు సొంత ఇళ్లను అందించే లక్ష్యంతో అమలు చేస్తోన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జిల్లా లో వేగవంతం గా జరిగేలా ప్రజాప్రతినిధులు, అధి కారులు కృషి చేస్తున్నారని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు పేర్కొన్నారు.మొదటి విడత , రెండవ విడత పూర్తి స్థాయి లో గ్రౌండింగ్ పూర్తి అయినందున, ఈ నెల లో రాష్ట్ర స్థాయి లో యాదాద్రి భువనగిరి జిల్లా మొదటి స్థానంలో గెలిచింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుంచి ప్రశాంస పత్రం, ల్యాప్ టాప్ ను పీడీ హోసింగ్ విజయసింగ్ కు జిల్లా కలెక్టర్ అందజేశారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పనులను త్వరగా పూర్తి చేసి మన జిల్లాను రాష్ట్ర స్థాయిలో ముందంజలో ఉండటానికి ప్రజాప్రతినిధులు,మండల స్పెషల్ అధికారులు, హోసింగ్ శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు,ఎంపీడీఓ లు,ఇంజనీరింగ్ ఎంపీవో, పంచాయతీ అధికారులు కృషి చేయడం జరిగిందన్నారు.క్షేత్ర స్థాయి లో అధికారులు నిర్మాణాల్లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల ను ఎప్పటికప్పుడు సందర్శించి లబ్ధిదారులతో నిరంతర మాట్లాడుతూ ఇసుక, మొరం తదితర సామాగ్రి నిర్ణీత ధరలకు అందేలా అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారన్నారని అన్నారు.. జిల్లా లో మొత్తం 9495 ఇల్లు మంజూరు కాగా 7730 గ్రౌండింగ్ దశ లో ఉన్నాయన్నారు. ఇందులో 4951 బెస్మెంట్ లెవల్ లో, గోడల దశలో 387, స్లాబ్ స్థాయి కి 134 దశ కి చేరుకున్నాయన్నారు.. ఇందుకు గాను 44 కోట్ల 94 లక్షల రూపాయలు లబ్ధిదారుల ఖాతా లోకి ప్రభుత్వం జమ చేసిందన్నారు. మిగతా ఇళ్ళు కూడా త్వరగా పూర్తి అయ్యేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలనీ,ఇందుకు లబ్ధిదారులు కూడా సహకరించి జిల్లా కి మంచి పేరు రావడానికి అందరూ కృషి చేయాలన్నారు.

# నీలగిరిలో వ్యక్తి హత్య

### కెపిఎం కళాశాల ఎదురుగా అన్నపూర్ణ క్యాంటీన్ లో ఘటన

### వివరాలు సేకరిస్తున్న పోలీసులు




**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 28 :** నల్లగొండ జిల్లా కేంద్రంలో బుధవారం అర్ధరాత్రి ఓ వ్యక్తి హత్య గురయ్యాడు. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. నాంపల్లి మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన చింత కింది రమేష్ (35) గత పదివేల క్రితం నల్లగొండ పట్టణానికి వచ్చి బీటిఎస్ లో అద్దె ఇంట్లో కుటుంబంతో కలిసి కిరాయికి ఉంటున్నాడు. రమేష్ కు భార్య ఇద్దరు కుమారు రమేష్ ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇటీవల రమేష్ కు తన సొంతూరైన వడ్డేపల్లిలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా బేస్మెంట్ లెవెల్ వరకు పూర్తి చేశారు. గత కొద్దిరోజులుగా వడ్డేపల్లికి వెళ్లిన రమేష్ భార్య పిల్లలను అక్కడే వదిలేసి ఇంటి పనులు చూసుకోమని తాను నాలుగు రోజుల క్రితం నల్లగొండకు వచ్చాడు. బుధవారం మధ్యాహ్నం నుంచి అతని స్నేహితులతో కలిసి డిఈవో కార్యాలయం సమీపంలో ఉన్న మద్యం షాపులో మద్యం సేవించినట్లు సమాచారం. అయితే బుధవారం అర్ధరాత్రి సమయంలో కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న అన్నపూర్ణ క్యాంటీన్లో రమేష్ రక్తపు మడుగులో మృతి చెంది ఉన్నాడు. గురువారం తెల్లవారు జామున గమనించిన స్థానికులు వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి సమాచారం అందించగా సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు వివరాలను డాగ్ ద్వారా వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, డాగ్ హ్యాండ్లర్ నాగరాజు, సిబ్బంది సేకరించారు. ఘటన స్థలం నుంచి డాగ్ స్క్వాడ్ మునుగోడు రోడ్ లో 5 కిలో మీటర్ల వరకు వెళ్లినట్లు తెలిసింది. పోలీసులు హత్యకు సంబంధించిన విషయంపై పలు కోణాలలో విచారణ చేస్తున్నారు. మృతుని బావ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నల్లగొండ వన్ టౌన్ సిఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

# తక్షణమే రోడ్లు సమస్య పరిష్కరించి, కలవట్లు పై బిర్జీలను ఏర్పాటు చేయాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



**తిప్పర్తి ఆగస్టు 28 ప్రభాతవార్త** సిపిఎం తిప్పర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల అధ్యయన యాత్ర అంతాయగూడెంలో ప్రారంభమై మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న ఈ యాత్రలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ గత రెండు రోజుల కురుస్తున్న వర్షాలతో అనేక ఊర్ల మధ్యలో కల్వట్లలో బిర్జులు లేకపోవడంతో వరద తీవ్రస్థాయిలో పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు చందనపల్లి నుండి పజ్జూరు మీదగా ఇండ్లూరు వరకు రోడ్డు పూర్తి కాకపోవడంతో పాత రోడ్డు తోమి మట్టి రోడ్డు వేయడం వల్ల వర్షానికి మట్టి బురదగా మారి బాటచారులు వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు అనేక ప్రాంతాలలో అధ్యయన బృందం పరిశీలనకు వచ్చిన సమస్యల్లో ప్రధానంగా చెరువులు కుంటల మధ్య బ్రిడ్జిలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అదేవిధంగా గ్రామాల మధ్య రోడ్ల సదుపాయం సరిగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు గ్రామాలలో ఇందిరమ్మ ఇంట్లో నిర్మాణం జరుగుతున్న అవి పాక్షికంగా జరుగుతున్నాయి తప్ప ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో జరుగుత లేవు ఇంకా గ్రామాలలో చాలామంది పూడి గుడిసెలోనే జీవనం సాగిస్తున్నారు ప్రభుత్వం తక్షణమే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని నేటికీ రైతులకు రుణమాఫీ కాకపోవడం చాలా దురదృష్టకరం గత 20 సంవత్సరాల నుండి కోటప్ప ముత్తడి పూర్తి కాకపోవడం దురదృష్టకరమని ఎన్నికలు వచ్చినప్పుడు హామీలు ఇయ్యడానికి తప్ప అమలు చేయడానికి నోచుకోని కోటప్ప ముత్తడిని తక్షణమే పూర్తి చేయాలని ప్రజా సమస్యల అధ్యయన బృందం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది ఈ కార్యక్రమంలో ప్రజా సమస్యల అధ్యయనయాత్ర బృంద సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి మన్నెం బిక్షం గండమల్ల రాములు ఆకిటి లింగయ్య దొంగరి వెంకన్న భీమగాని గణేష్ జంజరాల ఉమా పోకల శశిధర్ జంజరాల సైదులు చారి పార్టీ నాయకులు మహిళ సైదులు బ్రహ్మచారి యాదగిరి రెడ్డి జంజరాల నాగరాజు కొల్లు వెంకన్న కన్నెబోయిన శంకర్ దొంగరి నవీను లింగయ్య సైదులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# సౌమ్య విద్యామందిర్ లో కొలువు దీరిన గణనాథుడు


**చిట్యాల రూరల్, ఆగస్టు 28, ప్రభాతవార్త :**



వినాయకచవితిని పురస్కరించుకుని చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో వినాయకుని ప్రతిష్ఠించారు. ఈసందర్భంగా పాఠశాల డైరెక్టర్ బొడిగె రవీందర్ రాణి దంపతులు, ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూలు, పత్రి, లడ్డు, నైవేద్యాలు సమర్పించారు. అందరు సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఎల్లప్పుడు విద్యార్థులపై ఉండాలని కోరారు. పూజా కార్యక్రమంలో ఉపాధ్యాయులు రుద్రారపు లావణ్య, మునుకుంట్ల వేణు, మునుకుంట్ల స్వాతి, బెల్లంకొండ రాజేశ్వరి, కోనేటి యాదగిరి, సూరోజు హర్షిణి, విద్యార్థులు బోగ ఆనంది, ఆకుల సుప్రీత్, కొత్త ప్రణీత్, మెట్టు శివతేజ, లోడే కార్తీక్, బోగ పవిత్ర, రుద్రారపు కావ్య, బొడిగె ఆకాష్, బొడిగె అక్షర, రుద్రారపు ప్రణవి, అరణ్యశ్రీ, ప్రసన్న, సూరోజు శ్రీకృష్ణప్రియ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా ప్రదర్శన

***పెద్దవూర ఆగస్టు 28 ప్రభాతవార్త***



మండల పరిధిలోని 28 గ్రామపంచాయతీల ఫోటో ఓటర్ జాబితా డ్రాఫ్ట్ ను పబ్లిష్ చేశామని ఎంపీడీవో ఉమాదేవి తెలిపారు. ఓటర్లు ఏదైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే 30వ తేదీ లోపు అభ్యంతరాలను సంబం ధిత గ్రామపంచాయతీలో తెలపాలని సూచించారు. ఓటర్ జాబితాలో ఏవైనా తప్పులు ఉంటే కార్యదర్శులకు దృష్టికి తీసుకు వచ్చినట్లైతే వాటిని పరిష్కరిస్తారన్నారు. వారి వెంట ఎంపీడీవో సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

# నేడు డిండి మండల కేంద్రంలో ఎమ్మెల్యే మార్నింగ్

***డిండి, ఆగస్టు 28, ప్రభాతవార్త,***

దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే బాలు నాయక్ శుక్రవారం డిండి మండల కేంద్రంలో ప్రజలతో మమేకమై మార్నింగ్ వాక్ నిర్వహిస్తారని, బ్లాక్ కాంగ్రెస్, మండల అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై వివిధ కాలనీలో ఎమ్మెల్యే వెంట పర్యటించి, గ్రామానికి సంబంధించిన సమస్యలను మార్నింగ్ వాక్ లో ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని కోరారు.

## నేరాలు-దారుణాలు

# అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధం

***నడిగూడెం, ఆగస్టు 28, ప్రభాతవార్త:***



మండలం లోని రామాపురం గ్రామానికి చెందిన వారణాసి సింహాద్రి కి చెందిన పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమైంది. బీరువాలో ఉన్న రెండు తులాల బంగారం, వెండి పట్టీలు, 75 వేల నగదు, వంట సామాన్లు,వస్త్రాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఇల్లు పూర్తిగా కాలిపోయి ఐదు లక్షలకు పైగా నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వారణాసి సింహాద్రి, కుటుంబ సభ్యులు కోరారు. కోదాడకు చెందిన అగ్నిమాపక సిబ్బంది హుటా హుటానా వచ్చి మంటలు ఆర్పడంతో పెద్ద ప్రమాదం తప్పింది. పరిహారం అందించాలని బాధితుడు కోరారు.

# ఉరి వేసుకుని యువకుని ఆత్మహత్య

***కోదాడ, ఆగస్టు 28, ప్రభాతవార్త:***

ఒంటరితనం అనుభవిస్తూ మనస్థాపంతో ఒక యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రెడ్ల కుంట గ్రామానికి చెందిన చిరుతన గండ్ల రాజేష్ ( 21) ప్రైవేటు ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తున్నాడు. అతని తల్లి అతని చిన్నప్పుడే వదిలేసి వెళ్లిపోయినది. అతను తన అమ్మమ్మ వద్ద ఉంటూ, వచ్చిన జీతాన్ని డబ్బులను ఖర్చు చేస్తూ జులాయిగా తిరుగుతూ ఉండేవాడని తెలిపారు. ఎప్పుడు ఒంటరిగా ఫోన్ మాట్లాడుతూ, ఒంటరితనంతో మనస్థాపం చెంది గురువారం ఇంటిలో ఫ్యానుకు చీరతో వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుని తండ్రి చిరుతన గళ్ళ చిన్న కృష్ణయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సైసిహెచ్ గోపాల్ రెడ్డి తెలిపారు.

# ప్రమాదవశాత్తు బాలుని మృతి

***కోదాడ, ఆగస్టు 28, ప్రభాతవార్త:***



స్నేహితులతో సరదాగా గ్రామ శివారులోని చెరువుకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి ఒక బాలుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గణపవరం గ్రామంలో బుధ వారం చోటుచేసుకుంది. రూరల్ పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కుక్కడపు మనోహర్ ( 11) బుధవారం మధ్యాహ్నం సమయంలో తన స్నేహితులతో కలిసి గ్రామ శివారులో చెరువు వద్దకు వెళ్లి, చెరువు పైన పంట కాలవలో చేపలు పట్టుతూ బహిర్భూమి కి వెళ్లి ప్రమాదవశాత్తు కాలువలో పడి అతను భూ గూన లో ఇరికి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తండ్రి కుక్కడపు నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై సిహెచ్ గోపాల్ రెడ్డి తెలిపారు.

# పాలేరు వాగులో యువకుడు గల్లంతు

***అనంతగిరి ఆగస్టు 28 ప్రభాతవార్త:***



పాలేరు వాగులో యువకుడు గల్లంతైన విషాద ఘటన గురువారం గొండ్రియాల గ్రామంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని గొండ్రియాల గ్రామానికి చెందిన కిన్నెర ఉపేందర్ (35) తన స్నేహితుడుతో కలిసి మధ్యాహ్నం సుమారు 4:30 నిమిషాల ప్రాంతంలో పాలేరు వాగులో ఈత పందెం పెట్టుకుని వాదులోకి దూకారు. కాగా కిన్నెర ఉపేందర్ దివ్యాంగుడు కావడంతో పాలేరు వాగు వరద ఉధృతకు గురై గల్లంతయ్యాడు. యువకుడి స్నేహితుడు చింతిరాల అర్జున్ ఒడ్డుకు చేరుకొని గల్లంతైన ఉపేందర్ ను కాపాడేందుకు ప్రయత్నం చేయగా ఉపయోగం లేకుండా పోయింది.దీంతో విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు,స్థానికులు యువకుడి కోసం గాలింపు చేపట్టినప్పటికీ గల్లంతైన యువకుడు ఆచూకీ లభ్యం కాకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం తెలుసుకున్న పోలీసులు రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి యువకుడి కోసం ఎస్ క్యూ ఆపరేషన్ నిర్వహించారు.

## ప్రజా సమస్యలపై సిపిఎం పోరుబాట

**నడిగూడెం, ఆగస్టు 28, ప్రభాతవార్త:**

ప్రభుత్వాలు మారిన పల్లె ప్రజల మౌలిక సదుపాయాలు కల్పించడం లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం నడిగూడెం మండల కేంద్రంలో జరిగిన ప్రజాసమస్యల పరిష్కారం కోసం సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగం గా నడిగూడెం మండల కేంద్రంలో వార్డుల్లో తిరిగి సమస్యలు తెలుసు కున్నారు. ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన నడిగూడెం లో దళిత వాడలో డ్రైనేజ్ సమస్య తీవ్రంగా ఉందన్నారు. 50 ఏండ్లక్రితం ప్రభుత్వం మంజూరు చేసిన పక్క గృహాలు తప్ప నేటికీ ఇళ్లు రాని వారు అనేక మంది పేదలు ఉన్నారని నెమ్మాది అన్నారు. ఊరి మధ్య డ్రైనేజీ వాగు ఉండడం తో వర్ష కాలంలో అన్నీ వైపుల నుండి నీరు వచ్చి కాలువ గుండా ఊరు మధ్య నుండి వెళ్ళటం ప్రజలు తీవ్రం గా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీటివాగు ను వెడల్పు చేసి సి సి వెయ్యాలని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. నడిగూడెంలో 50 ఏండ్ల కింద కట్టిన ఉర్దూ స్కూల్ నివాస ప్రాంతాల్లో ఉండి పిల్లలు బడికి రాక ఎన్నో సవంత్సరాల నుండి శిథిలావస్థకు చేరింద న్నారు. దీంతో చుట్టూరా ఉన్న నివాస ప్రాంత ప్రజలు దుర్గంధంతో ఇబ్బంది




పడుతున్నారని, వెంటనే కూలీ పోయే దశలో ఉన్న భవనాన్ని మరమ్మతులు జరిపించిప్రభుత్వ కార్యాలయాలకు ఉపయోగించాలని నెమ్మాది కోరారు. ప్రతీ వార్డులో మురికి కాలువలు నిర్మించాలని, ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని, ఆసరాపింఛన్లు ఇవ్వాలని, ఎస్సీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా వడ్డీ లేని ఋణాలు ఇవ్వాలని నెమ్మాది డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, మండల కమిటీ సభ్యులు, మాజీ వైస్ ఎంపీపీ కోరుట్ల శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్ బీరవెల్లి సుధాకర్‌రెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ మల్లెలవెంకన్న, శాఖ కార్యదర్శి అనంతల కృష్ణయ్య, కోరుట్ల ప్రసాద్, ఎలుగూరి పాండు, అనుసూర్య, శకుంతల, లక్ష్మి, శకుంతల, గంగా, లక్ష్మి, పెంటుసాబ్, భాష, వీరబాబు, మహేందర్, నవీన్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు

**మునగాల ,ఆగస్టు 28, ప్రభాతవార్త :**



వినాయక చవితి వేడుకను పురస్కరించుకొని మునగాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ యూత్ కమిటీ ల ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన కూడళ్ల లో మండపాలు ఏర్పాటు చేసి ఘననాథుని ఏర్పాటు చేశారు. గ్రామాల్లో చిన్న పెద్ద తార తమ్య భేదం లేకుండా ఏకమై పెద్ద ఎత్తున గణనాథులకు పూజలు చేశారు. ఇండ్లలో గణేష్ ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి శ్రద్దలతో గణనాథుని కృపకు పాత్రులు కావాలని మొక్కులు మొక్కుకోవడం జరిగింది. విఘ్నాలు తొలగించే వినాయకునికి నిష్ఠతో సందడి వాతావరణం లో పూజా కార్యక్రమాలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు అందించారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనల మేరకు పరిమిషన్ తీసుకుంటూ ఏర్పాటు చేయడం జరిగింది. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తుగా గణనాథుని యొక్క కమిటీ ఆధ్వర్యంలో వారిని బాధ్యులుగా చేస్తూ ఆన్లైన్లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్‌కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతుంది

**మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు లింగం రాఘవరెడ్డి**

**అనంతగిరి ఆగస్టు 28 ప్రభాతవార్త:**



తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతుం దని మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు లింగం రాఘవరెడ్డి రెడ్డి ప్రకటన ద్వారా అన్నారు. రాష్ట్రంలో యూరియా కోరతకు, రైతులు ఇబ్బందులు ఎదుర్కో వడానికి కేంద్ర ప్రభుత్వమే కారణమని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం గత కొన్ని నెలలుగా కేంద్ర ప్రభుత్వా న్ని విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోవడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీ బద్నాం చేయాలని చూస్తుందని ఆరోపించారు. యూరియా సమస్య ను కొందరూ రాజకీయంగా వాడుకోవాల ని చూస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి వారిపట్ల ప్రజలు, రైతులు అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. సమస్యలపై పార్లమెంట్ వేదికగా తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ఆందోళన చేసినప్పటికీ కూడా కోటా మేరకు యూరియా విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ఈ సారి ముందస్తు వర్షాలు రావడంతో అన్ని ప్రాంతాల్లోనూ ఒకేసారి అన్ని రకాల పంటలు సాగు అయ్యాయని, దీంతో ఒకేసారిపెద్ద మొత్తంలో యూరియా కావాల్సి వచ్చినప్పటికి, రాష్ట్ర అవసరాల మేరకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రప్రభుత్వం వివక్ష చూపు తుందని స్పష్టం చేశారు. కేంద్రప్రభుత్వం ఇప్పటికైనా తెలంగాణ రైతులు అవసరాల మేరకు యూరియా సరఫరా చేయాల న్నారు. కోదాడ నియోజక వర్గ రైతులకు యూరియా కొరత అధిగమించేందుకు రాష్ట్రమంత్రి ఉత్తం కుమార్‌రెడ్డి, స్థానికఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతి రెడ్డి అధికారు లను ఎప్పటి కప్పుడు అప్రమత్తం చేస్తూ సమీక్షలు నిర్వహిస్తున్నారనీ అన్నా రు. రైతుల పక్షాన కేంద్ర ప్రభుత్వాపై పోరాటం చేస్తున్న మంత్రి, ఎమ్మెల్యే లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## అమరవీరులకు నివాళులర్పించిన నాయకులు

**నడిగూడెం, ఆగస్టు 28, ప్రభాతవార్త:**



విద్యుత్ ఉద్యమంలో అమరులైన వారికి స్థానిక సిపిఎం పార్టీ కార్యాల యంలో గురువారం నాయకులు నివాళులర్పించారు. వారి ఆశయాలు ఆదర్శం కావాలన్నారు. విద్యుత్ ఉద్యమంలో జరిపిన పోరాటం మరువలేనిది అన్నారు. ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నా రు. ఈకార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, కొరట్ల శ్రీనివాస్, బీరవల్లి సుధాకర్ రెడ్డి, కృష్ణయ్య, మల్లెల వెంకన్న, అనసూయ పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలు విడుదల

**నడిగూడెం, ఆగస్టు 28, ప్రభాతవార్త:**



గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల కొరకు వార్డుల వారిగా సిద్ధం చేసిన ఓటర్ జాబితాను మండల వ్యాప్తంగా ఆయా గ్రామ పంచాయతీలలో గురువారంప్రదర్శించారు. మండలంలోని నడిగూడెం, కాగితా రామచంద్రపురం గ్రామ పంచాయతీలలో ప్రదర్శించిన ఓటర్ జాబితాల పై ఏమైనా అభ్యం తరాలు ఉంటే ఈనెల 30 లోపు ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల లో తెలియజేయాలని నడిగూడెం, కాగిత రామచంద్రపురం పంచాయతీ కార్య దర్శులు ఉమారాణి, అనిల్ లు తెలిపారు. అదేవిధంగా మండలంలోని 15 గ్రామపంచాయతీలలో ఓటర్లజాబితాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**నడిగూడెం, ఆగస్టు 28, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో వినాయక చవితి పర్వదిన వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నవరాత్రులను నిర్వహిస్తున్నారు. గ్రామాల ప్రధాన వీధులలో నిలువెత్తు విగ్రహాలను ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలను జరుపుతున్నారు. మొదటి రోజు పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. విఘ్నేశ్వర పూజ ఎంతో ప్రాధాన్యత సంతరించుకోవడంతో పోటీలు పడి విగ్రహాలు ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు చేస్తున్నారు. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో వేడుకలు జరుగు తున్నాయి. నడిగూడెం, బృందావనపురం, రామాపురం, చాకిరాల, సిరిపురం, వల్లపురం, చెన్నకేశవపురం తదితర గ్రామాలలో వేడుకలు ఘనం గా ప్రారంభమయ్యాయి. సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తు న్నారు. దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేయడంతో పలువురు ఉత్సవకమిటీ సభ్యులు వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. మండలం లోని పలు దేవాలయాలలో కూడా విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు చేస్తున్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి. పోలీస్ శాఖ సిబ్బంది నిఘా పెట్టి వేడుకలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.




## సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

**కోదాడ, ఆగస్టు 28, ప్రభాతవార్త:**

సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ పనిముట్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పాలెం రజని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయు క్తంగా 202526 సంవత్సరానికి గాను రైతులకు వ్యవసాయ పనిముట్లను 40 నుంచి 50శాతం సబ్సిడీపై అందిస్తున్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, మహిళా, చిన్నా, సన్నకారు రైతులకు 50 శాతం సబ్సిడీ, ఇతర సామాజిక వర్గాల రైతులకు40 శాతంసబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. చేతితో లేదా బ్యాట రీతో మందు కొట్టే పంపులు 182, పవర్/తైవాన్ స్ప్రేయర్లు 27, రోటో వేటర్లు 8, సీడ్ ఫర్టిలైజర్ డ్రిల్ 2, పవర్ వీడర్ 1, బ్రష్ కట్టర్ 02, పవర్ టిల్లర్ 02, మొక్కజొన్న పొట్టుతీసే యంత్రం 01 , గడ్డి కట్టే యంత్రం 02, ట్రాక్టర్‌తో దున్నే పనిముట్లు కల్టివేటర్, డిస్క్ హ్యారో, నాగలి, దమ్ము చక్రాలు మొదలైనవి12, పొలంగట్టు చెక్కే యంత్రం 02 అందుబాటులో ఉన్నాయ న్నారు. పనిముట్లు కావలసిన రైతులు 05 సెప్టెంబర్ 2025 వ తేదీలోగా దరఖాస్తుచేసుకోవాల్సి ఉదిగా ఆమెకోరారు. దరఖాస్తుచేసుకోవడానికి దరఖాస్తు ఫారం, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ట్రాక్టర్‌కు సంబంధించిన పనిముట్లు అయితే ట్రాక్టర్ ఆర్‌సి జిరాక్స్, మండ ల కమిటీ తీర్మానం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి అందజేయా లన్నారు.

## అమీనాబాద్ లో ఘనంగా గణేష్ నవరాత్రులు

**అనంతగిరి, ఆగస్టు 28ప్రభాతవార్త:**



మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో గణేష్ నవరాత్రుల సందర్భంగా వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఆయా మండపాల వద్దకు వినాయక విగ్రహాలను భారీ ఊరేగింపుతో తీసుకెళ్లారు. అమీనాబాద్ బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ దాత గోళ్ళ నరేష్ కుమార్, నవ్య దంపతులు కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం పురోహితులు తీర్థం వెంకటేశ్వరశర్మ తో వేద పండితుల మంత్రోచ్చారణతో గణేష్ విగ్రహాన్ని ప్రతిష్టించి తొలి పూజ అందించి విఘ్నేశ్వరుడికి హారతి ఇచ్చి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని గ్రామం సుభిక్షంగా ఉండాలని వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలకు వీల్ చైర్ బహుకరణ

**కోదాడ, ఆగస్టు 28, ప్రభాతవార్త:**



ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల కొరకు స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం వీల్ చైర్ ను ట్రస్ట్ సభ్యులు ఆసుపత్రి వైద్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు వీల్ చైర్ ఎంతగానో ఉపయోగపడుతుందని, సహకరించిన దాతలు శివకోటి ఆంజనేయులు, కామాక్షమ్మ జ్ఞాపకార్థం అందించిన శివకోటి ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు. స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి చారు గండ్ల ప్రవీణ రాజశేఖర్, పబ్బు గీత, వంగవీటి రామారావు, శ్రీనివాసరావు, వత్తి నరేందర్, వెంకటరమణ, స్వాతి, ప్రసాద్, వైద్యులు నరసింహ, హాస్పిటల్ సిబ్బంది లావణ్య, జ్యోతి, రమేష్ ,కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# కొలనుపాక వాగుపై యుద్ధ ప్రాతిపదికన బ్రిడ్జినీ నిర్మించాలి :

**ఆలేరు, ఆగస్టు 28, ప్రభాతవార్త:** ఎడతెరిపి కురుస్తున్న వర్షాలకు కొలనుపాక వాగు ప్రవహించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్న ఆలేరు మండలం కొలనుపాక గ్రామం లోని వాగుపై బ్రిడ్జిని యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎడతెరిపి కురుస్తున్న వర్షాల కారణంగా ప్రవహిస్తున్న కొలనుపాక వాగును గురువారం వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఎన్నికల ముందు గెలిచిన వెంటనే కొలను పాక వాగుపై బ్రిడ్జిని నిర్మిస్తారని ప్రజలకు హామీ ఇచ్చి గెలిచిన తర్వాత శంకుస్థాపనకే పరిమితం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో వాగు లప్పై బ్రిడ్జి లేకపోవడం వల్ల ఇప్పటి వరకే చాలామంది వాహనదారులకు తీవ్రగాయాలయ్యాయి మరికొంద రు మృతి చెందారు అయిన ప్పటికీ ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తనట్టు చోద్యం చూస్తున్నారని ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి కొలను పాక వాగుపై యుద్ధ ప్రాతిపదికన బ్రిడ్జి నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బోగ శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ, మండల పట్టణ ప్రధాన కార్యదర్శిలు శేషత్తంఅమరేందర్, ఏలగల వెంకటేష్, ఉపాధ్యక్షుడు మాస పేట రాజు, కార్యదర్శి బైరి మహేందర్ గౌడ్, ఓ బి సి మండల ప్రధాన కార్యదర్శి అంకం రాజు, బూత్ అధ్యక్షులు గడ్డం సందీప్, శ్యామల శ్రీకాంత్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గిరిబోయిన పరశురాములు, కొత్తపల్లి శివ, తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదకరంగా మారిన హైవే రోడ్డును మరమ్మతు చేయాలి



**తుర్కపల్లి, ఆగస్టు 28 ,ప్రభాతవార్త:** తుర్కపల్లి మండలం లో ఇటీవల కురిసిన వర్షానికి సంగ్య తండా, జేతిరామ్ తండా మధ్యలో కెనాల్ వద్ద రోడ్డు చాలా ప్రమాదకరంగా మారింది. నేషనల్ హైవే ఎన్ హెచ్ 161 ఏ ఏ జగదేవ్పూర్ నుండి భువనగిరి కి వెళ్లే రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుచున్నారు. రోజు వేలాదిగా వాహనాలు నడిచే హైవే రోడ్డు ప్రమాదకరంగా మారిందని, ప్రమాదాలు జరగకముందే రోడ్డును మరమ్మత్తు చేయాలని అధికారులను కోరారు.

# పొట్టిమర్రి వాగు పై నుండి రాకపోకలు బంద్

## నిండిన పలు చెరువులు పారుతున్న మత్తళ్లు

**రాజాపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త:** రాజాపేట మండలంలోని పలు చెరువులు నిండడంతో పాటు మత్తళ్ళు దుమ్కుడంతో గొలుసు కట్టి చెరువులోకి నీరు చేరుతుండడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత రెండు రోజులుగా ఈ వర్షాకాలంలో ఎన్నడు లేని విధంగా సుమారు 13 సెంటీమీటర్ల వర్షం కురవడంతో వాగుల లోకి నీరు రావడం కొన్ని చెరువులు నిండి పోవడం మండలంలో నెలకొంది. సీఐ మాదాసు శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎస్సై అనిల్ కుమార్ పోలీస్ బృందం ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగిస్తుండగా, పొట్టి మరి వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలను నిలిపివేసి బందోబస్తు ఏర్పాటు చేశారు. బేగంపేట బ్రిడ్జి వద్ద పరిశీలన చేశారు. పొట్టి మర్రి వాగు నుండి కాకుండా ఇతర మార్గాల గుండా ప్రయాణం చేయాలని ఎస్ఐ కోరారు. అత్యాసర పరిస్థితుల్లో తప్ప ప్రయాణాలు చేయకూడదని ఎస్ఐ కోరారు.



# ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 28*



నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 28 వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని చెరువుగట్టు గ్రామంలో ఏర్పాటు చేసిన పలు గణపతి మండపాల వద్ద విగ్నేశ్వరుడికి మొదటి రోజు నిర్వహించి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెరువుగట్టు గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ ఎంపిటిసి మేకల రాజిరెడ్డి. పూజలో పాల్గొన్న వారు కొండూరు శంకర్, దుబ్బాక శ్రీధర్, కమ్మంపాటి వెంకటయ్య, దొడ్డి నర్సింహ, గొరేదేవి నర్సింహ, బాలం బిక్షం, గాదరి రాంబాబు, మేకల కరుణాకర్ రెడ్డి, వంపు శివ, దొడ్డి యాదయ్య, గుంటి నర్సింహ, వంపు లింగయ్య, కట్ట బిక్షం, పానుగుల్ల శంకర్, వనం మోహన్ బాబు, భరత్, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

# కోర్టులో బూర్గుపల్లి నకిలీ రసీదు

## ఆందోళన చెంది అప్రమత్తమైన ఉద్యోగులు

**రాజాపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త:** రాజాపేట మండలం బూరుగుపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పేరుతో గ్రామపంచాయతీ కార్యాలయం పేరుతో నకిలీ రసీదు సృష్టించడంతోపాటు ఏకంగా కోర్టులోనే ప్రవేశపెట్టి కోర్టునే తప్పుతోవ పట్టించారు. ఈ సంఘటన గురువారం రాజపేట మండలంలో మండల పరిషత్ కార్యాలయంలో తీవ్ర చర్చనీయంగా మారడంతో పాటు పంచాయతీ కార్యదర్శులు అందరూ ఉ . వివరాల్లోకి వెళితే రాజపేట మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన చిలుక ప్రశాంత్ పేరున 320 రూపాయలు ఇంటి పన్ను చెల్లించి రసీదు పొందినట్లు తప్పుడు కాగితాన్ని సృష్టించారు. అట్టి రసీదు నెంబర్ 53 గా ఉండడంతోపాటు 26 సెప్టెంబర్ 2024వ తేదీన పన్ను చెల్లించినట్లు రసీదులో పేర్కొన్నారు. ఇంటి నెంబర్ 234 గా నమోదు చేశారు. పక్కాగా గ్రామపంచాయతీ రౌండ్ సీల్ వేయడంతోపాటు, గ్రామపంచాయతీ కార్యదర్శి స్టాంపును కూడా చక్కగా వేశారు. గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రకాష్ గా సంతకం చేశారు. కాగా బూరుగుపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి జ్యోతి కొనసాగుతుండగా, మండలంలో ప్రకాష్ అనే పేరుతో కార్యదర్శి లేరు. దీంతో గుట్టురట్టు యింది. ఇట్టి దొంగ రసీదు కోర్టులో జామీన్ కోసం ప్రవేశపెట్టారు. ప్రధానంగా ప్రకాష్ అనే పేరుగల పంచాయతీ కార్యదర్శి లేకపోవడం బూరుగుపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి గా మహిళ ఉండడంతో దొంగ రసీదుగా వెంటనే బయటపడింది. ఈ విషయంపై కోర్టులో పోలీసు స్టేషన్లో చర్చ, విచారణ మొదలైనట్లు తెలిసింది. గతంలో పలు కేసుల్లో ఇలాంటి నకిలీ రసీదులు ఎన్నో కోర్టులో జామిన్ కోసం అందజేసినట్లు మండలంలో చర్చ మొదలైంది. అంతేకాకుండా గ్రామపంచాయతీ రికార్డుల్లో ఇంకెన్నితప్పుడు ధ్రువీకరణలు అవుతున్నాయోనని మండల ప్రజలు భయపడుతున్నారు.



# నూతన రాష్ట్ర అధ్యక్షులుకి శుభాకాంక్షలు తెలియజేసిన మేడి వాసుదేవ్

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 28** బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా నియమితులైన బడంగ్పేట్ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్‌కు నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి వాసుదేవ్ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను, కాన్సి రాం గారి కలలను, అక్క మాయా వతి నాయకత్వాన్ని ముందుకు తీసుకు పోగల సమర్థమంతమైన నాయకులు ఇబ్రామ్ శేఖర్ అని కొనియాడారు, అయన నాయకత్వంలో బహుజన్ సమాజ్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని, గతంలో వారు అనేక ఎన్నికలలో విజయం సాధించి, తన అపర చాణిక్యతతో బడంగ్పేట్ డిప్యూటీ మేయర్ కావడం విశేషమని తెలియజేశారు. అతి సమర్థమంతమైన నాయకుని ఎంపిక చేసినందుకు బెహాంజి మాయావతికి ధన్యవాదాలు తెలియజేశారు. బహుజనులకు రాజ్యాధికారంతోటి ఆర్థిక ,సామాజిక , రాజకీయ న్యాయం చేకూరు తుందని , ఈ దేశంలో రాజ్యాంగమే మేనిఫెస్టోగా ముందుకు సాగుతున్న ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని. అంబేద్కర్ కలలుగన్న సామాజిక న్యాయం ఒక్క బహుజన్ సమాజ్ పార్టీతో మాత్రమే సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేయడంలో తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.



# అర్వపల్లి మృతికి బిఆర్ఎస్ నేతల సంతాపం

**కట్టంగూర్, ఆగస్టు 28, ప్రభాతవార్త,** మునుకుంట్ల గ్రామానికి చెందిన కామ్రేడ్ సిపిఐ ఎంఎల్ జనశక్తి నాయకులు పెదబోయిన అర్వపల్లి యాదవ్ మృతి చెందడంతో గురువారం కట్టంగూరు మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్ పూల మాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, కలిమేర మాజీ సర్పంచి పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ అంతటి శ్రీను, వల్లపు రమేష్, లోడంగి రాములు, లింగస్వామి తదితర పాల్గొన్నారు. అదేవిధంగా అర్వపల్లి మృతదేహానికి బిఆర్ఎస్ పార్టీ మండలమాజీ పార్టీ అధ్యక్షులు ఉట్కూరు ఏడుకొండలు, నల్గొండ జిల్లా సీనియర్ గుండాల మల్లేష్ గౌడ్, ఉట్కూరు నాగేష్, బాలు తండు సోమయ్యగౌడ్, గుండగోని తిరుపతి గౌడ్ తదితరులు దేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు.



# వాగులు, చెరువులను పరిశీలించిన సిపిఐ బృందం



**రాజాపేట ,ఆగస్టు 28 ,ప్రభాతవార్త:** రాజాపేట మండలంలో వివిధ గ్రామాల్లో గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఈ సందర్భం గా రాజాపేట సిపిఐ బృందం గురువారం వివిధ గ్రామాల చెరువులను రోడ్ డ్యామ్ లను పరిశీలించి మాట్లాడారు. సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం మాట్లాడుతూ పొంగిపొర్లుతున్న వాగుల వద్ద ప్రజల జాగ్రత్త గా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిలింగ్ సభ్యులు మూలపోవయ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక చవితి వేడుకలు

**కట్టంగూర్, ఆగస్టు 28, ప్రభాతవార్త,** మండల కేంద్రమైన కట్టంగూర్ తో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామ నాయకులు, పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం ఈ పండుగను ఇదే విధంగా జరుపుకుంటారని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని కూడళ్లలో ప్రత్యేక అలంకరణలు చేసి, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. గురువారం పామనగుండ్ల లో జరిగిన గణేష్ పూజల్లో టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, పామనగుండ్ల మాజీ సర్పంచ్ వడ్డే సైదిరెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# కొండమల్లేపల్లిలో ఎమ్మెల్యే బాలునాయక్ సుడిగాలి పర్యటన



**కొండమల్లేపల్లి, 28ఆగష్టు, ప్రభాతవార్త:** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గురువారం ఎమ్మెల్యే బాలునాయక్ క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా పట్టణాలు, గ్రామాలబాట పట్టారు. మార్నింగ్ వాక్ విత్ పీపుల్స్ కార్యక్రమంపేరిట ప్రజల్లోకి వెళుతూ సమస్యలు పరిష్కరిస్తున్నారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన పలు సమస్యలను అధికారులు అక్కడికక్కడే పరిష్కరిస్తున్నారు. అయితే ప్రధానంగా మిషన్‌భగీరథ, నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, వేలాడే వైర్లు, డ్రైనేజీ, రోడ్లు, ఫించన్లు, ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళుతున్నారు. సంబంధిత సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ఆదేశిస్తుండటంతో అక్కడికక్కడే సమస్యలు పరిష్కారం అవుతున్నాయని ప్రజలు హర్షంవ్యక్తం చేస్తున్నారు. మార్నింగ్ వాక్ విత్ పీపుల్స్ కార్యక్రమం ఒక వినూత్న ఆవిష్కరణ అని ప్రజల హృదయాలకు దగ్గరైన కార్యక్రమమే కాకకుండా సమర్థవంతమైన మార్గమని, ప్రజలతో నడుస్తూ, ప్రజకోసం పని చేస్తూ ఆయన నిజమైన జనహిత ఎమ్మెల్యేగా నిలుస్తున్నారని, ప్రతి క్షణం ప్రజలకోసం, ప్రతి అడుగు సంక్షేమంవైపు వెళ్లడం ఎమ్మెల్యే బాలునాయక్ దూరదృష్టికి నిదర్శనమని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని, నియోజవర్గం మొత్తం పర్యటించి ప్రజాసమస్యల పరిష్కారంకోసం కృషి చేస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు .ఈ కార్యక్రమంలో ఎంపిడివో బాలరాజురెడ్డి, తహసీల్దార్ నరేందర్, ఆర్ఐ శ్రీనివాస్, గ్రామపంచాయతీ సెక్రటరీ దాకునాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ఎంఎ సిరాజ్‌ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ డా.దూదిపాల వేణుధర్‌రెడ్డి, మాజీ ఎంపిపిలు దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, పసునూరి యుగేందర్‌రెడ్డి, కొర్ర రాంసింగ్, కిన్నెర హరికృష్ణ, గంధం సురేష్, నీలం శ్రీనివాస్‌యాదవ్, కోట్ల జగదీష్‌పటేల్, ఎండి నజీర్ మౌలానా, కాంగ్రెస్‌పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వెల్మకన్నె గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

...బండ శ్రీశైలం



**గట్టుప్పల్, 28ఆగష్టు, ప్రభాతవార్త:** వెల్మకన్నె గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. గురువారం గట్టుప్పల్ మండలంలోని వెల్మకన్నె గ్రామంలో సిపిఎం ఇంటింటి కార్య క్రమంలో ఆయన పాల్గొని ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ నల్లగొండ డిపోనుండి వెల్మకన్నెమీదుగా చౌటుప్పల్ వరకు ఉదయం, మధ్యాహ్నా, సాయంత్రం బస్సు సర్వీసులు నడపాలని, గట్టుప్పల్ రోడ్డునుండి స్కూల్ వరకు చాపల మారయ్య ఇంటి వరకు సిసి రోడ్డు వేయాలని అన్నారు. గ్రామంలోని 10వార్డుల్లో మురికి కాలువలు సక్రమంగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని, వర్షాకాలంలో రహదారులు గుంతలమయమై ప్రయాణం కష్ట మవుతుందని, కొన్ని కాలనీల్లో ఇప్పటికీ సిసి రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్త చేశారు. కేంద్ర ప్రభుత్వం 11ఏళ్లుగా ప్రజా సమస్యలు పరిష్కరించకుండా భావోద్వేగాలను రెచ్చగొడుతూ విధ్వంస పాలన సాగిస్తోందని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగక పోవడంతో గ్రామసమస్యలు మరింత పెరిగాయన్నారు. చీకటిమామిడి మెయిన్ లైన్ కారణంగా వెల్మకన్నె ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడు తున్నారని, వెంటనే గట్టుప్పల మెయిన్‌లైన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లాకమిటీ సభ్యులు చాపల మారయ్య, నాయకులు టేకుమట్ల కృష్ణ, పదనబోయిన యాదగిరి, అబ్బయ్య, అంజయ్య, గంగన్న, గోని మహేష్, రేవల్లి సత్తయ్య, లింగయ్య, నరసింహ, పదసనబోయిన రాములు, పదసనబోయిన లింగయ్య, చాపల రమేష్, పరికుప్పల నరసింహ, బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇంతమంది మనవాళ్లు ఉన్నా ఇప్పించలేకపోతున్నారెందుకు...

...బిఆర్ఎస్ జిల్లా నాయకుడు చెరుకు లింగంగౌడ్



**మర్రిగూడ, 28ఆగష్టు, ప్రభాతవార్త:** కల్లుగీత వృత్తిలో ప్రమాదానికి గురైన బాధిత కుటుంబా లకు ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి ఇవ్వడంలేదని బిఆర్ఎస్ జిల్లా నాయకుడు చెరుకు లింగంగౌడ్ అన్నారు. పిసిసి ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, బిసి సంక్షేమశాఖ మాత్యులు పొన్న ప్రభాకర్, బిసి కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, ఇంతమంది నాయకులు కాంగ్రెస్‌పార్టీలో ప్రభుత్వ ప్రధాన పదవుల్లో ఉన్నా ప్రభుత్వాన్ని ఒప్పించి వృత్తిలో ప్రమాదానికి గురైన 710మందికి ఇవ్వాల్సిన 12కోట్ల 60లక్షలు ఇప్పించలేకపోతున్నారని అన్నారు. ఈ విషయం అనేమార్లు వారి దృష్టికి తీసుకెళ్లామని, సిఎం రేవంత్‌రెడ్డి లస్కర్‌గూడ సభలో తక్షణమే విడుదల చేస్తామని చెప్పారని, నాడు సభలో ముఖ్య నాయకులు ఉన్నారని అయినప్పటికీ నేటివరకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా అందించలేదని ,ఇప్పటికైనా బాధితులకు అందాల్సిన ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని లింగంగౌడ్ ఒక ప్రకటనలో కోరారు.

# భగత్‌సింగ్ నగర్‌లో గణేషుడికి పూజలు



**చండూరు, 28ఆగష్టు, ప్రభాతవార్త:** చండూరు మున్సిపల్‌లో గల భగత్‌సిగ్ నగర్‌లో గురువారం వినాయకునికి రెండవరోజు గురువారం పూజా కార్యక్రమాన్ని గంట శ్రీనివాస్ విజయులు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో అనంతుల మల్లేష్, గంట శివశంకర్, గంట భార్గవి, ఏకాలపు రామచంద్రం, సుధాకర్, రాఘవేందర్, వంశి, పాలకూరి వేదవ్, గంట సత్తమ్మ, పురోహితులు భావండ్ల కొండయ్య పాల్గొన్నారు.

# ఘనంగా జాల తిలక్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**చింతపల్లి, 28ఆగష్టు, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు జాల తిలక్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఆయన అభిమానులు ఘనంగా నిర్వ హించారు .అంబేద్కర్ చౌరస్తావద్ద కేక్‌కట్‌చేసి మిఠాయిలు పంచారు. అనంతరం స్థానిక ఆదర్శ వృద్ధాశ్రమంలో వింజమూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు, ప్రజా గాయకుడు ఆరెకంటి జగన్ ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పుట్టినరోజు జరుపుకుంటున్న తిలక్‌రెడ్డి నిండు నూరేళ్ల ఆరోగ్యంతో, సంతోషంగా ఉండాలని వృద్ధులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చెట్టిపల్లి చిరంజీవి, చెట్టిపల్లి నాగరాజు, భీనమోని సాయి, కోటేష్, నాగార్జున, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడికి తొలి పూజలు

**చండూరు, 28ఆగష్టు, ప్రభాతవార్త:** చండూరు మున్సిపల్‌లోని అయ్యప్ప నగర్‌లో తోకల వెంకన్న నివాసం దగ్గర నెలకొల్పిన వినాయకుని వద్ద బుధవారం మొదటిరోజు పూజా కార్య క్రమాన్ని చండూరు మున్సిపల్ మాజీ చైర్మన్ తోకల వెంకన్న చంద్రకళ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి గోపాల్, బోయపల్లి హనుమంతు, నర్సింగ్ నరసింహ, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు వార్త

# మండలంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

...బిజెపి ధర్నా

**మర్రిగూడ, 28ఆగష్టు, ప్రభాతవార్త:** మర్రిగూడ మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బిజెపి ఆధ్వర్యంలో గురువారం మర్రిగూడ తహసీల్దార్ కార్యాలయముందు ధర్నా నిర్వహించి, తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులుకు వినతి ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా మండల ప్రభారి కోమిటి వీరేశం మాట్లాడుతూ శివన్నగూడెం ప్రాజెక్టును వెంటనే పూర్తిచేయాలని, భూనిర్వాసితులకు ప్రభుత్వ బెనిఫిట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మర్రిగూడ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లను యమించాలన్నారు. రోగులకు కావాల్సిన మందులు, పరికరాలు అందుబాటులో ఉండాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో లింకురోడ్లను నిర్మించి ప్రజల సమస్యలు రాలన్నారు. రాజపేట తండా నుండి మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రివరకు 4లైన్‌రోడ్డును వేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలుచేయాలన్నారు. ప్రతి మహిళలకు 2500రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో మండల ప్రభారి కోమిటి వీరేశం, మండల అధ్యక్షుడు పాల్వావత్ రాజేందర్‌నాయక్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, స్థానిక సమస్యల మండల కన్వీనర్ గ్యార గోపాల్, యాస అశోక్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు నారోజు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శులు చాపల వెంకటేష్, రాకొండ ప్రదీప్‌రెడ్డి, మామిడి పరుశురాం, జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షుడు గ్యార రామలింగం, మండల గిరిజన మోర్చా అధ్యక్షుడు ఆంగోత్ భాస్కర్‌నాయక్, జిల్లా కిషోర్, కుక్కల వెంకటేష్, ముత్తు లింగం, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగించాలి

**చింతపల్లి, 28ఆగష్టు, ప్రభాతవార్త:**



ప్రస్తుతం వ్యాప్తిచెందే సీజనల్ వ్యాధులపట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, వాటిపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని డిఎంఅండ్ హెచ్‌వో పుట్ల శ్రీనివాస్ వైద్యులకు, సిబ్బందికి సూచించారు. గురువారం చింతపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి, ఐపి, గర్భిణీ స్త్రీలకు అందిస్తున్నన సేవలను ఆయన పరిశీలించారు. కక్కకాటు, పాముకాటు మందులను పరిశీలించారు. సీజనల్ వ్యాధులబారిన పడకుండా ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించాలని, ఫీవర్ సర్వే చేయాలని, అన్ని మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు నిల్వ ఉంచుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్యుత్తమ సేవలు అందించాలని సూచించారు. వారివెంట డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.కళ్యాణచక్రవర్తి, డా.కేశ రవి, చింతపల్లి పిహెచ్‌సి వైద్యులు శ్రీదేవి, ఇక్బాల్, పిహెచ్‌సి సిబ్బంది ఉన్నారు.

# ప్రెస్‌క్లబ్ నూతన భవన నిర్మాణం

**చండూరు, 28ఆగష్టు, ప్రభాతవార్త:** ఈఎల్వీ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగుదిండ్ల భాస్కర్ చండూరు మున్సిపల్‌లో అసంపూర్తిగా ఉన్న ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణం తన సొంత ఖర్చులతో నిర్మాస్తానని అన్నారు. గురువారం ఆయన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రెస్ క్లబ్‌ను మూడు నెలల్లో పూర్తిచేసి, ఫర్నీచర్‌ను తన సొంత ఖర్చులతో అందజేస్తానని, అర్హులైన జర్నలిస్టులకు ఆరోగ్యబీమా కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వంగూరి నగేష్‌యాదవ్, గంట శ్రీనివాస్, మాధగోని ఆంజ నేయులు, కర్నాటి వెంకటేశం, బోయపల్లి రమేష్, కురుపాటి శ్రావణ్, ఉప్పరబోయిన భగవంతు, తిరుమణి శ్రీశైలం, వంశి, నల్ల స్వామి, ఆవుల శేఖర్, పిట్టల రాంబాబు, రవీందర్‌చారి, జక్కలి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

గ్రామాల అభివృద్దే ధ్యేయం వేముల...!!

**ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు 28** గ్రామాల అభివృద్దే ధ్యేయంగా కృషి చేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, గురువారం నాడు కేతేపల్లి మండలంలోని గుడివాడ గ్రామంలో రూ. 20.00 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు, అనంతరం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు,కాసానగోడు గ్రామంలో రూ. 20.00 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసి., మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ. 14.50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న కంప్యూటర్ గది నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు, అనంతరం వేముల వీరేశం మాట్లాడుతూ,



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే కై కృషి చేయాలని తెలిపారు, ప్రతి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుత్తా మంజులమాధవ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కంపాసటి శ్రీనివాస్, ఎంపీటీవో కే .శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు , కోట మల్లికార్జున్, బొజ్జ సుందర్, నాయకులు మాజీ వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాలపై టిఆర్ఎస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి

## నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



**కట్టంగూర్, ఆగస్టు 28, ప్రభాతవార్త,** స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ల జాబితా రూపకల్పనలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమాలకు పాల్పడే అవకాశ మున్నదని, ఈ నేపథ్యంలో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన సూచనలు ప్రతి నాయకుడు, కార్యకర్త తప్పని సరిగా పాటించాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఓటర్ జాబితాలో బీఆర్ఎస్ సానుభూతి పరుల ఓట్లు గల్లంతు కాకుండా గ్రామ స్థాయిలోనీ ప్రతి నాయకుడు అప్రమత్తంగా పరిశీలించాలని, ఎన్నికల సంఘం విడుదల చేసే ముసాయిదా జాబితాను గ్రామంలోనే తనిఖీ చేసి, ఏదైనా అక్రమాలు గమనిస్తే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఎమ్మెల్సీ లు ఎల్. రమణ, డా. దాసోజు శ్రవణ్, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ భరత్ కుమార్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన కమిటీకి అన్ని హోదాలలో ఉన్న నాయకులు సంపూర్ణ సహకారం అందించాల న్నారు. ఓటర్ జాబితా తయారీ ఈ రోజు నుంచే ప్రారంభమైనం దున ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులు క్షుణ్ణంగా పర్యవేక్షించాలని, ఆగస్టు 31వ తేదీలోగా సంబంధిత ఎంపీడీఓ కార్యాలయంలో అభ్యంతరాలు నమోదు చేయాల్సిఉందిగా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 2న ప్రచురించే తుది జాబితాలో బీఆర్ఎస్ సానుభూతిపరుల ఓట్లు గల్లంతు కాకుండా తిరిగి చేర్చేలా కృషి చేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని, ప్రజా స్వామ్యంలో ప్రతి ఒక్కరి ఓటు అమూల్య మైనదని, బీఆర్ఎస్ కార్యకర్తలు, సానుభూతిపరుల ఓట్లు ఉద్దేశ పూర్వకంగా తొలగించే ప్రయత్నం చేస్తే కచ్చితంగా అడ్డుకోవాలని చిరుమర్తి పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ఏదైనా అక్రమాలను ప్రజల ముందుకు తీసుకెళ్లి, వారి కుట్రలను తిప్పికొట్టడానికి బిఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సూచించారు.

# వరద ప్రవాహంతో మూసి ఎనిమిది గేట్లు ఎత్తిన అధికారులు

ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు 28



నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం గత రెండు రోజుల నుండి తెలంగాణలో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి, ఈ వర్షాలతో మూసి ఎగువ ప్రాంతాలలో వరద ప్రవాహం పెరగడంతో మూసి ఉన్న 30 గేట్లు ఉండగా, ఎనిమిది గేట్లను ఎత్తి నీటిని కిందకు వదిలారు, మూసి ఎగువ ప్రాంతం నుండి 9.166 క్యూసెక్కుల నీరు వస్తుండడంతో, 8 గేట్ల ద్వారా 11.945 క్యూసెక్కుల నీటిని కిందికి వదిలారు,ప్రాజెక్టుపూర్తిస్థాయి నీటిమట్టం 645 ఫీట్లు కాగా ప్రస్తుతం నీటిమట్టం 643. 66 ఫీట్లు వాటర్ ఉందని ప్రాజెక్ట్ అధికారి మధు తెలిపారు.

# ప్రభుత్వ ఆస్పత్రిలో గురువారం కొనసాగిన అల్పాహారం

ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 28



నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాలిగౌరారం వాస్తవ్యులు కీర్తిశేషులు కోతి దేవయ్య జ్ఞాపకార్థం అమెకూతురు దాత విజయ లక్ష్మి సహ కారంతో నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రి లో రోగుల అటెండెన్స్ 200 మంది కీ పైగా అల్పాహారం అందించడం జరిగింది క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ కందాల పాపిరెడ్డి, జిల్లా ప్రతినిధులు డి సూర్య కుమార్, బొల్లం క్రిష్ణమూర్తి, కార్యదర్శి సూర్య చందర్ రావు, కోశాధికారి అండెం వెంకన్న, గుర్రం అంతయ్య, టి.ప్రభాకర్ రావు, సత్యనారాయణ, ఉప్పల సంతోష్, బొల్లం శోభారాణి, స్టాఫ్ నర్స్ కుమారి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 28



ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.గురువారం ఆమె నార్కెట్ పల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓ. పి, ఏఎన్ సి,మందుల స్టాక్ రిజిస్టర్లను పరిశీలించిన అనంతరం ప్రసవాలు,గర్భిణీ స్త్రీల సంఖ్య, ఏఎన్ సి పరీక్షలు,తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిహెచ్ సిలలో సాధారణ ప్రసవాలను పెంచాలని చెప్పారు. కుక్క కాట్ల వివరాలను సైతం అడిగి తెలుసుకున్నారు.ప్రజలు వీధికుక్కల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన కల్పించాలని,కుక్క కాటుకు గురైన వారికి రేబిస్ వ్యాధి సోకకుండా యాంటీ రేబిస్ వ్యాక్సిన్ సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.గ్రామపంచాయతీ సహకారంతో కుక్కలకు స్టెరిలైజేషన్ చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు.హాస్టల్/పాఠశాలలలో ఆరోగ్య విద్య సందర్శనలపై ఆరా తీశారు.ఎన్ఆర్సిపి రిజిస్టర్, ఎన్సిడి కార్యక్రమాలపై సమీక్షించారు.సీజనల్ వ్యాధులు, ఔషధ స్టాక్ లభ్యతపై వైద్యులకు పలు సూచనలు అందజేశారు.వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ఉండేందుకు తగిన చర్యలు తసుకోవడంతో పాలు ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ పట్ల అవగాహన కల్పించాలని సూచించారు.మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి తక్కువగా ఉన్నందున గ్రౌండింగ్‌ను పెంచాలని చెప్పారు.అంతకు ముందు తహశీల్దార్, ఎంపిడి ఓలను జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తులను గురించి అడిగి తెలుసుకున్నారు. కాగా నార్కెట్ పల్లి మండలంలో మొత్తం 308 మరణాలు సంభవించగా, జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి 158 దరఖాస్తులు రావడం జరిగిందని, వాటిని పరిశీలిస్తున్నట్లు తహసిల్దార్ ఎంపీడీవోలు వివరించారు.కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఉమేష్,మండల వైద్య అధికారి డా॥ఉమేష్ తదితరులు ఉన్నారు.




# వినాయక ఉత్సవాల నిర్వహణకు రూ.10 లక్షల విరాళం

చిట్యాల రూరల్, ఆగస్టు 28, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంతో పాటు వివిధ గ్రామాల్లో యువకులు ఏర్పాటు చేయనున్న వినాయక ఉత్సవాల నిర్వహణకు తెలంగాణ రాష్ట్ర డెయిరీ డెవలప్మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి రూ. 10లక్షలు అందజేశారు. గ్రామానికి వచ్చిన అమిత్ రెడ్డిని పలు యువజన సంఘాల బాధ్యులు కలిసి వినాయక ఉత్సవాల నిర్వహణ గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన ఒక్కో యువజన సంఘానికి రూ.15వేల పైచిలుకు చొప్పున సుమారు 60 యువజన సంఘాల సభ్యులకు రూ.10 లక్షల నగదును చందాల రూపంలో వారికి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితిని ఐక్యమత్యంతో ఎవ్వరికి ఇబ్బం దులు కల్గకుండా నిష్టతో పర్వదినాన్ని జరుపుకోవాలని సూచించారు. వినాయకచవితి అంటే అందరికీ ప్రీతికరమని విఘ్నాలను తొలగించే వినాయకుడికి ప్రతి ఒక్కరు భక్తిభావంతో పూజలు నిర్వహించాలన్నారు. విఘ్నాధిపతి విఘ్నాలను తొలగించడమేకాకుండా ప్రజల ఆశీస్సులు అందించి కోరికలను నెరవేర్చుతాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తా యువసేన అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోలగోని స్వామి, మలిదశ తెలంగాణ ఉద్యమనేత పల్లపు బుద్ధుడు, మాజీ ఉపసర్పంచ్ ఉయ్యాల లింగయ్య, సోషల్ మీడియా ఇంచార్జీ పట్ల జనార్దన్, నాయకులు జనపాల శ్రీను, కురుపతి లింగయ్య, బొడ్డు శ్రీను, పాకాల దినేష్, ఉయ్యాల నరేష్, మేడబోయిన శ్రీను, బోయ స్వామి,బోయ లక్ష్మయ్య, ఎలిమినేటి హరిప్రసాద్, మందుగుల కుమార్, ఉయ్యాల మల్లేష్, పల్లపు రామకృష్ణ, మర్రి యాదయ్య, రూపని నర్సింహ పాల్గొన్నారు.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

కట్టంగూర్,ఆగస్టు 29, ప్రభాతవార్త,



18 నుండి 59 సంవత్సరాల వయసు మధ్యలో ఉన్న కుటుంబ పెద్ద మరణిస్తే ఇంట్లోని కుటుంబ సభ్యులు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కొరకు దరఖాస్తు చేసుకోవాలని డిండి మండల తహశీల్దార్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన విలేకరుల మాట్లాడుతూ తేది 1/04/2017 తరువాత చనిపోయిన వారి వారసులు ఈ పథకానికి అర్హులని, ఈనెల 30వ తేదీ వరకు తేదీ శనివారం దరఖాస్తుల స్వీకరణకు చివరి రోజు అని, సంబంధిత గ్రామ పంచాయతీ లో గాని, తహశీల్దార్ కార్యాలయం గుండ్లపల్లి లో ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, కావున ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులైన వారు యజమాని మరణ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు పాసు పుస్తకం, ఆదాయ ధ్రువీకరణ పత్రం వంటి తదితర పత్రాలు జతపరచాలని సూచించారు.

# రెండు ఏళ్లైయిన పూర్తికాని నర్సింగబట్ల రోడ్డు

ప్రజలు నడవలేని స్థితిలో కంకర పోసి వదిలారు

వెంటనే పూర్తి చేయాలి



**నల్గొండ రూరల్ ఆగస్టు 28, ప్రభాతవార్త:** నల్లగొండ మండలం నర్సింగభట్ల నల్లగొండ రోడ్డు నిర్మాణం రెండు సంవత్సరాలు గడిచినా పూర్తికాకపోవడంపై సిపిఎం నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రోజు సిపిఎం ఆధ్వర్యంలో నడవలేని స్థితిలో వున్నా కంకర రోడ్డు పైన నిరసన తెలిపారు.సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు, రోడ్లు భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ-నర్సింగభట్ల రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టారని, ఆరు నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ, రెండు సంవత్సరాలు గడిచినా నల్లగొండ నుండి నర్సింగభట్ల రోడ్డు పనులు పూర్తి కాలేదని, ఇది ప్రభుత్వ నిరక్ష్యానికి నిదర్శనమని అన్నారు.ప్రభుత్వం "డబ్బు లేదని" సాకుతో రోడ్డు పనులు ఆపివేయడం అన్యాయమని, వెంటనే కాంట్రాక్టర్లను, అధికారులను సమీక్షించి పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తాత్కాలికంగా అయినా కంకర ను సదునుచేసి మట్టితో పూడ్చి ప్రజలు నడవడానికి అనువుగా రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. నర్సింగభట్ల కు వెళ్లే వారు రాములబండ కొండారం నుండి చుట్టూ తిరిగి వెళ్తున్నారని అన్నారు. రెండు సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకొనే నాథుడే లేదని అన్నారు. రోడ్లు పూర్తి చేయలేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ నిరసనలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండా అనురాధ, సిపిఎం నల్లగొండ మండల కార్యదర్శి నలుపురా సైదులు, మండల కమిటీ సభ్యులు పోలె సత్యనారాయణ, కొండా వెంకన్న, బొల్లు రవీందర్, ముక్కముల యాదయ్య, రొయ్య సీతారాములు, పాల్గొన్నరు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ ( శాలిగౌరారం.) ప్రభాతవార్త. ఆగస్టు 28** గురువారం ఆమె శాలిగౌరారం ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మిక సందర్శించి జాతీయ కుటుంబ ప్రయోజనం కింద వచ్చిన దరఖాస్తుల వివరాలను ఎంపీడీవో జ్యోతిలక్ష్మి , తహసిల్దారు జమీరుద్దీన్ లను అడిగి తెలుసుకున్నారు.కాగా ఏప్రిల్ 1,2017 నుండి మండలంలో 176 మరణాలు సంభవించగా, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద 73 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 23 దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించడం జరిగిందని తహసిల్దార్ జిల్లా కలెక్టర్ కు వివరించారు.జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద లబ్ధిదారులకు మేలు చేకూర్చేందుకుగాను దరఖాస్తుల స్వీకరణ,పరిశీలన ప్రక్రియలను వేగవంతం చేసి శనివారంలోగా ఆర్డిఓ ద్వారా ఆన్లైన్ లో పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీల తుది ఓటర్ జాబితా ప్రచురణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలను ఎంపీడీవో జ్యోతిలక్ష్మి ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శాలి గౌరారం నుండి ఊట్కూరు వెళ్లే రహదారిలో లో లెవెల్ కాజ్ వే పై నీరు ప్రవహిస్తుండగా పరిశీలించారు. అలాగే ఉట్కూరు నుండి బండమీదిగూడెం వెళ్లే రహదారి వద్ద కూడా రోడ్డుపై నీరు ప్రవహిస్తున్నదని తెలుసుకొని పరిశీలించి పరిస్థితిపై నివేదిక సమర్పించాలని తహసిల్దారు, ఎంపీడీవోలను ఆదేశించారు

# చిన్న కట్ట చెరువుకు గండి..

పంట పొలాల్లో ఇసుక మేటలు..!

పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వ ఆదుకోవాలి

బూర గండి వద్ద బ్రిడ్జి నిర్మించాలని ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి గ్రామస్తుల విజ్ఞప్తి



**నల్గొండ రూరల్ ఆగస్టు 28, ప్రభాతవార్త:** గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు భారీగా వరదరావడంతో నల్గొండ మండలం ఖాజీ రామారం గ్రామంలోని చిన్న కట్ట చెరువుకు గండిపడి వరి పంట పొలాల్లో ఇసుక మేటలు వేశాయని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఎగువనున్న సీతాఫల చెరువు నిండుకుండల మారి ఉధృతంగా అలుగు పోవడంతో దిగువనున్న చిన్న కట్టకు గురువారం తెల్లవారుజామున నీటి ఉధృతి పెరిగి చిన్న కట్ట తెగిపోవడం జరిగింది. దీంతో చెరువు కట్ట కింద ఉన్న పంట పొలాల్లో ఇసుక మేటలు వేయడంతో పాటు పంట పొలంలో వరి తీవ్రంగా నష్టపోయాయి. అంతేకాకుండా అవతలి వైపుకు వెళ్లే రైతులకు అఘాతంగా మారింది. చిన్న కట్ట తెగడంతో దిగనున్న బూర గండి, ముత్యాలమ్మ చెరువులకు వరద పెరిగి ప్రమాదకరంగా మారింది. అంతేకాకుండా ఖాజీ రామారం, అల్లిగూడెం గ్రామాల నుండి వ్యవసాయ పనులకు నల్లగొండకు వెళ్లే ప్రజలకు బూరగండి చెరువు సమీపాన ర్యాంపుపై వరద ప్రభావం తీవ్రంగా ఉండడంతో ప్రయాణానికి అడ్డంకిగా మారిందని అన్నారు. వర్షం వచ్చినా ప్రతిసారి గ్రామం నుండి నల్లగొండకు వెళ్లే ప్రజలు నడుము లోతు నీళ్లలో ప్రయాణం చేయాల్సి వస్తుందని అన్నారు. బూర గండి చెరువు ర్యాంపు స్థానంలో నూతనంగా బ్రిడ్జి నిర్మించి గ్రామ ప్రజల ప్రయాణానికి ఇబ్బంది లేకుండా ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి విజ్ఞప్తి చేశారు.

## జగిని టెక్స్ టైల్స్, జగిని దంత వైద్య శాల వారి మట్టి వినాయక విగ్రహాల పంపిణి..

మట్టి వినాయకులనే పూజించాలి పర్యావరణన్ని కాపాడాలి..

డీఎస్పీ శివరాం రెడ్డి

**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 28 :** వినాయక చవితి పండుగకు మట్టి వినాయకులనే పూజించాలని డిఎస్పీ శివరాం రెడ్డి అన్నారు. జగిని టెక్స్ టైల్స్,జగిని దంత వైద్య శాల ఆధ్వర్యంలో స్థానిక హైదరాబాద్ రోడ్ లో ఏర్పాటుచేసిన శిబిరంలో మట్టి వినాయకులను డిఎస్పి శివరాం రెడ్డి, సీఐ రాజశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ లక్ష్మయ్య లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి వినాయకుల వలన పర్యావరణ పరిరక్షణ వాతావరణ సమతుల్యత ఏర్పడుతుందన్నారు జగిని టెక్స్ టైల్స్ అధినేత జగిని వెంకన్న మాట్లాడుతూ గత పదకొండు సంవత్సరాలుగా జగిని టెక్స్ టైల్స్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఈ పండుగ కూడా వినాయకులను పంపిణీ చేస్తున్నామన్నారు మట్టి వినాయకులనే పూజించాలని కోరారు అలాగే తమ సంస్థ తరఫున అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. డా. ఆదిత్య జగిని మాట్లా డుతూ పేద వారికి మా జగిని దంత వైద్య శాల తరపున ఉచిత సేవలు అందిస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, నవీన్, రవి, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు..

జిల్లా ప్రజలకు, అధికారులకు సిబ్బందికి వినాయక చవితి శుభాకాంక్షలు:: జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ...



**నల్గొండ. ప్రభాతవార్త. ఆగస్టు 28** వినాయక చవితి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాథునికి జిల్లా ఎస్పీ పాల్గొని ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు అధికారులకు,సిబ్బందికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ,జిల్లాలో నవరాత్రి ఉత్సవాలు శాంతి యుత వాతావరణం భక్తి శ్రద్ధలతో కులమతాలకు అతీతంగా సోదరభావం నిర్వహించుకోవాలనీ తెలిపారు. మండపాల వద్ద నిర్వాహకులు, యువత పోలీస్ వారి సూచనల పాటిస్తూ సహకరించాలని తెలిపారు.ఈ పూజ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్,నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, 2 టౌన్ సీఐ రాఘవరావు, ట్రాఫిక్ సీఐ మహా లక్ష్మయ్య, ఆర్.ఐలు సంతోష్, సూరప్ప నాయుడు, శ్రీను, నరసింహ,హరిబాబు, యస్.ఐ సైదా బాబు, ఆర్.యస్.ఐలు కళ్యాణ్ రాజ్,రాజీవ్,అఖిల్, సాయి రామ్,శ్రావణి,మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను వెలికితీయడంలో "వార్త" పత్రిక ముందంజ ..

డిఎస్పి శివరాం రెడ్డి ..

వార్త 29వ వార్షికోత్సవ పుస్తకం ఆవిష్కరణ



**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 28 :**ప్రజా సమస్యలను పరిష్క రించడంతో పాటు ప్రజలకు, ప్రభుత్వానికి అను సంధానంగా పని చేయడం లో వార్తాపత్రిక ముందం జలో ఉందని నల్గొండ డి.ఎస్.పి కొలను శివరాంరెడ్డి అన్నారు. వార్త దినపత్రిక 29వ వార్షికోత్సవ సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన పుస్తకాన్ని గురువారం డీఎస్పీ ఆవిష్కరించి మాట్లాడారు. ఇదే స్ఫూర్తితో ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రజా సంక్షేమం, ప్రభుత్వ పథకాలను వారికి చేరవేయడంలో ముందుం డాలని సూచించారు. పుస్తకా విష్కరణ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా బ్యూరో ఇంచార్జ్ శేషరాజుపల్లి వీరస్వామి, నల్లగొండ ఆర్ సి ఇంచార్జ్ ఉబ్బని సైదులు ఉన్నారు.

## అర్వపల్లి మృతికి ఎమ్మెల్యే వీరేశం సంతాపం

*కట్టంగూర్,ఆగస్టు 29, ప్రభాతవార్త,*



మండలంలోని మునుకుంట్ల గ్రామానికి చెందిన పెద్దబోయిన అర్వపల్లి అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం సందర్శించి మృతదేహంపై పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అర్వపల్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వీరేశం వెంట కట్టంగూర్ మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, అనుకుంటా మాజీ సర్పంచ్ గడుసు శంకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నిండుకుండలా మారిన బీబీనగర్ పెద్ద చెరువు

*బీబీనగర్, ఆగస్టు 28 (ప్రభాతవార్త):*

వరుసగా కురుస్తున్న వర్షాలతో బీబీనగర్ పెద్ద చెరువు నిండుకుండలా మారింది. వరుసగా కురుస్తున్న వర్షాలతో ఎగువన ఉన్న చెరువులు పలుకులు పోయడంతో పెద్ద ఎత్తున నీరు బీబీనగర్ పెద్ద చెరువులకు చేరడంతో చెరువు కాస్త త్వరలోనే అలుగు పోయడానికి నిండుకుండలా మారింది. మండల పరిధిలోని జైనపల్లి, రాయరావుపేట, నెమరగోముల, మహాదేవపురం, కొండమడుగు పరిధిలోని చెరువులు గత కొద్ది రోజుల నుండి అలుగు పోయడంతో వాటి నుంచి పెద్ద ఎత్తున నీరు బీబీనగర్ చెరువులోకి చేరుతున్నది. ఎగువన కురుస్తున్న వర్షాలతో చిన్నేటి వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. బీబీనగర్ పరిధిలోని జాతీయ రహదారి పై గల పోలీస్ స్టేషన్ సమీపంలో ఘన సర్వీసు రోడ్లపై నుండి ఉధృతంగా నీరు



ప్రవహించడంతో సర్వీసు రోడ్డు బందు చేయించారు. ఈ మార్గం గుండా ప్రయాణాలను రద్దు చేశారు. భారీ కేడ్లను ఏర్పాటు చేశారు.మగ్దుంపల్లి వద్ద వాగు పరవళ్ళు తొక్కుతూ ప్రవహిస్తున్నది. బీబీనగర్ పోచంపల్లి మండలాలలో కలిపే రుద్రవెల్లి బ్రిడ్జిపై నుండి ఉధృతంగా మూసి పరవళ్ళు తొక్కుతున్నది.

## భువనగిరి




## ప్రమాదకరంగా గుర్రాల దండి రోడ్డు

*బీబీనగర్, ఆగస్టు 28 (ప్రభాతవార్త):*

వరుసగా కురుస్తున్న వర్షాలతో గుర్రాల దండి నుండి మగ్దుంపల్లి వెళ్లే రోడ్డు కృంగిపోయి ప్రమాదకరంగా మారింది. గుర్రాలదండి పెద్ద పలుగు 33/11 కె.వి సబ్ స్టేషన్ ముందు గల రోడ్డు కృంగిపోయి ప్రమాదకరంగా మారింది. అధికారులు పట్టించుకోని రోడ్డుని మరమ్మత్తులు చేపట్టాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రమాదాలు జరిగే ప్రమాదం పొంచి ఉన్నదని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంగూరి శంకర్ కోరారు.

## హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

*భువనగిరి రూరల్ ఆగస్టు 28 (ప్రభాతవార్త):*

అకాల వర్షాల కారణంగా భువనగిరి మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి, సిరివెనికుంటలో రహదారిపై పొంగి పొర్లుతున్న వాగులను గురువారం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు చీర్క సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో పర్యటించి పర్యవేక్షి ంచారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ ఇదే రహదారిపై ప్రతినిత్యం ప్రయాణం చేస్తున్న భువనగిరి ఎమ్మెల్యే, ఎంపీ సమన్వయ లోపంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జాలు చేసి యదేచ్చగా ప్లాట్లు చేయడం వల్ల వరద నీరు రహదారులపై చేరి ప్రయాణికులకు, రవాణా సౌకర్యానికి తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నయని అన్నారు. తక్షణమే ఈ రహదారులపై బ్రిడ్జిలను నిర్మించి



ప్రయాణికులను ప్రాణాపాయం నుండి కాపాడాలని కోరారుపాశం భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాది రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ సురేష్ గౌడ్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి ఆకుతోట రామకృష్ణ కార్యాలయ కార్యదర్శి మంగు నర్సింహ్మారావు, మండల ప్రధాన కార్యదర్శి మాటూరి అనిల్ గౌడ్,మండల సీనియర్ నాయకులు క్యాసాని శ్రీనివాస్, కొత్తపల్లి చంద్రశేఖర్,మాణిక్యం రెడ్డి, బూరుగు మణికంఠ, సాదినేనిఉపేందర్ బూత్ అధ్యక్షులు గాదె శేఖర్, బొర్రా సత్యనారాయణ, దయ్యాలు కుమార్, వివిధ మండల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొమ్మాయిగూడెం గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలి

*రామన్నపేట, ఆగస్టు 28 (ప్రభాతవార్త):*



కొమ్మాయిగూడెం గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించి,కుక్కల బెడదను నివారించాలని సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయం ముందు గురువారం నిరసన వ్యక్తం చేసి పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం గ్రామ కార్యదర్శి శానగుండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామంలో బోర్ల నీరు అందక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మంచినీటి బోర్లు వేయాలని, కుక్కల బెడదతో అనేకమంది గాయాల పాలవుతున్నారని తెలిపారు. కుక్కల నివారణకు ప్రత్యామ్నాయం తీసుకోవాలని, గ్రామంలో డ్రైనేజీల దుర్గంధంతో వ్యాధులు ప్రబలుతున్నాయని, వెంటనే పారిశుద్ధం పై దృష్టి కేంద్రీకరించి, అన్ని వార్డుల్లో లైట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల 30న రామన్నపేట మండల తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్ర రవీందర్, ఎర్ర కాటమయ్య, అంతటి నర్సింహ, పొట్టచెర్వు నాగయ్య, సాగర్ల శేఖర్, బాణాల నవీన్ రెడ్డి, ఎర్ర రామ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు సవరణ జాబితాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**

*భువనగిరి, ఆగస్టు 28 (ప్రభాతవార్తటర్ల*



సవరణ జాబితాలో వెల్లడి పై పార్టీ నేతల ప్రత్యేక దృష్టి సారించాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తెలిపారు.గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని, ప్రతి అర్హత కలిగిన వ్యక్తి పేరు ఓటర్ల జాబితాలో తప్పక ఉండాలని,అయితే ఇటీవల వెలువడుతున్న ఓటర్ల సవరణ జాబితాలో అనేక లోపాలు కనిపిస్తున్నాయన్నారు. పలువురు అర్హుల పేర్లు మినహాయించబడి ఉండగా, కొంతమంది మరణించిన వారి పేర్లు కూడా ఇంకా కొనసాగుతున్నాయన్నారు. ఇలాంటి లోపాలను తక్షణమే సరిచేయడంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు చురుకుగా వ్యవహరించాలని పేర్కొన్నారు.ప్రతి గ్రామం, ప్రతి బూత్ స్థాయిలో నాయకులు ఓటర్ల జాబితాలను పరిశీలించి లోపాలను గుర్తించి, వాటిని ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఓటు హక్కు కోల్పోవడం అనేది ప్రజాస్వామ్యంలో తీవ్రమైన అన్యాయమని,అందుకే ప్రతి ఒక్కరికి ఓటు హక్కు వినియోగం జరిగేలా చూసే బాధ్యత మనందరిదని సునీత అన్నారు.ఈ సందర్భంగా ఆమె పార్టీ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. వృద్ధులు, మహిళలు, యువత, కొత్తగా ఓటు హక్కు పొందిన వారందరి పేర్లు సక్రమంగా నమోదు అయ్యేలా చూడాలని, ఎవరూ మినహాయింపుకాకుండా పర్యవేక్షణ చేయాలని ఆమె సూచించారు.

## గణపతి హోమంలో పాల్గొన్న కలెక్టర్

*భువనగిరి రూరల్ ఆగస్టు 28 (ప్రభాతవార్త*



:వినాయకచవితి పండుగను పురస్కరించుకుని పట్టణ కేంద్రంలోని ఇందిరానగర్ అరుంధతి యూత్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన గణపతి హోమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి వినాయకుడిని ప్రతిష్టించి సాక్షాత్తు అరుణాచల శివుడే ప్రత్యక్షమయ్యేలా చేశారని యూత్ సభ్యులను అభినందించారు. ఒరిస్సాలోని పూరి జగన్నాథ్ నుండి వికాస్ బృందం విచ్చేసి ప్రత్యేకంగా మట్టితో గణేషుడిని తయారు చేయడం గొప్ప విషయమని అన్నారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు కలెక్టర్ ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ,యూత్ అధ్యక్షులు జాలిగం విఘ్నేష్ , మాజీ కౌన్సిలర్ పడిగల ప్రదీప్ , సోమేశ్వరాలయం చైర్మన్ కొల్లూరి రాజు , పెరుమాండ్ల ధరణి కుమార్, బందారు రవివర్ధన్, కరకాల సుదర్శన్, బట్టె సుదర్శన్, సిలివేరు రమేష్, చిలుకమారి గణేష్, బుషపాక ఈశ్వర్ బాబు, బర్రె నరేందర్, ఎడ్ల భరత్ , ఐలాపురం బాబు, దర్గాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల సీఈవోల బదిలీలపై హైకోర్టు స్టే

**నిబంధనలకు విరుద్ధంగా బదిలీలు చేశారంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయం ఆరు వారాలకు కేసు వాయిదాబదిలీలపై వివాదం**

*భువనగిరి, ఆగస్టు 28 (ప్రభాతవార్త):*

రాష్ట్రంలోని సహకార సంఘాల్లో పనిచేస్తున్న కార్యనిర్వహణాధికారుల బదిలీలను ప్రభుత్వం ఇటీవల చేపట్టింది. అయితే ఈ బదిలీలు నిబంధనలకు విరుద్ధంగా జరిగాయంటూ పలువురు సీఈవోలు హైకోర్టును ఆశ్రయించారు.వాదనలు విన్న హైకోర్టు, సీఈవోలు సమర్పించిన పత్రాలను పరిశీలించిన అనంతరం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. దీంతో బదిలీలపై తాత్కాలికంగా బ్రేక్ పడినట్లు అయింది .కేసు తదుపరి విచారణను హైకోర్టు ఆరు వారాలకు వాయిదా వేసింది.బదిలీల ప్రక్రియలో పారదర్శకత పాటించలేదని వారు ఆరోపిస్తున్నారు.సీనియారిటీ, అర్హతలు, విధానపరమైన మార్గదర్శకాలు పూర్తిగా పక్కన పెట్టారని పేర్కొన్నారు.ప్రభుత్వం తరపు న్యాయవాదులు మాత్రం బదిలీలు నిర్వహణ పరమైన అవసరాల దృష్ట్యా, పరిపాలన సౌలభ్యం కోసం జరిగాయని వాదించారు.ఎటువంటి అన్యాయం జరగలేదని, బదిలీలలో చట్టపరమైన లోపం లేదని హైకోర్టుకు సమర్పించారు. ఇదిలా ఉంటే డిసెంబర్ 17న, 2022న జారీ చేసిన జీవో నెంబర్ 44 ప్రకారం సహకార సంఘాల్లో మూడు సంవత్సరాల పైబడి విధులు నిర్వహిస్తున్న సీఈఓ లతోపాటు సిబ్బందిని బదిలీ చేయాలంటూ ఈనెల 22న తెలంగాణ కోఆపరేటివ్ రాష్ట్ర కమిషనర్ ప్రత్యేక ఉత్తరుడు జారీ చేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు ఈనెల 25న డీఎల్ ఈసీ మీటింగ్ ఆమోదం మేరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని 107 సహకార సంఘాల పరిధిలో పనిచేసే కార్యనిర్వహణ అధికారులను బదిలీ చేస్తూ డి ఎల్ ఈ సి కన్వీనర్ ఏకంగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ కొంత మంది సీఈవోలు హైకోర్టును ఆశ్రయించారు.ఉద్యోగుల్లో అనిశ్చితి..ఈ కేసుతో సహకార సంఘాల సిబ్బంది, ఉద్యోగుల్లో అయోమయం నెలకొంది.బదిలీలు నిలిచిపోయాయా? లేక మళ్లీ అమలవుతాయా?" అనే సందేహాలు కలుగుతున్నాయి.కొందరు ఇప్పటికే బదిలీ ఆర్డర్లు అందుకున్నా, హైకోర్టు స్టే కారణంగా కొత్తబాధ్యతలుస్వీకరించలేకపోతున్నారు.సహకార రంగంపై ప్రభావం..బదిలీలపై తలెత్తిన వివాదం వల్ల సహకార సంఘాల కార్యకలాపాలు కూడాకొంతవరకుప్రభావితమయ్యాయి. పాలనలో అనిశ్చితి, పారదర్శకత లోపం ఉద్యోగులలో అసంతృప్తి పెంచుతున్నాయి.రాబోయే ఆరు వారాల్లో కేసు విచారణలో బదిలీలు చెల్లుబాటు అవుతాయా? లేక రద్దవుతాయా? అన్న దానిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



## వాడల్లో ఘనంగా గణపయ్య వేడుకలు

మిర్యాలగూడ. ఆగస్టు 28 ప్రభాతవార్త

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా వాడ వాడ లా ఘనంగా గణపతి విగ్రహాలు ప్రతిష్టించారు. జోరు వానలో సైతం భక్తులు గణపతి విగ్రహాలను ఉత్సవ మంటపాలకు తరలించారు. గణేష్ మార్కెట్ లో 50వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు. తిరుపతి వెంకటేశ్వర స్వామి దేవాలయం నమూనాలో సెట్టింగ్ వేసి వినాయక స్వామి దర్శనం కల్పిస్తున్నారు. వినాయక చవితి వేడుకలు పురస్కరించుకొని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి. మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు పలు మండపాల వద్ద చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు. ఉత్సవ కమిటీల సభ్యులు పాల్గొన్నారు. అదే విధంగా హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని రెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్ష కార్యదర్శులు ఎడవల్లి శ్రీనివాసరెడ్డి.రేపాల పురుషోత్తం రెడ్డి.తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి.గంజి వెంకటేశ్వర్లు. ధర్మపాల్ రెడ్డి. కందకట్ల అశోక్ శ్రీధర్.చిలుకూరు శ్యామ్ . పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. రమణ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. మట్టి గణపతిని



పూజిద్దాం. పర్యావరణాన్ని కాపాడుదాం. 25వ వార్డు ఇన్చార్జి గోదాల పట్టణంలోని 25 వ వార్డు శివాజీ నగర్. సంతోష్ నగర్. కృష్ణ కాలనీ పరిసర ప్రాంతాలలో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ స్ఫూర్తితో జి జే ఆర్ యువసేన ఆధ్వర్యంలో సుమారు 500 మట్టి విగ్రహాలను వార్డు ఇన్చార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి గణపతిని పూజిద్దాం. పర్యావరణాన్ని కాపాడుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రాథోడ్.దీప సైదిరెడ్డి. చిన్నరాజు. శంకర్.రమేష్. యశ్వంత్. శ్రీకాంత్ సాయి.వంశీ.చరణ్. లోకేష్ వంశీ, బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల ప్రదర్శన

మిర్యాలగూడ. ఆగస్టు 28 ప్రభాతవార్త

ప్రభాతవార్త: రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గ నిర్దేశాల మేరకు నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం గ్రామపంచాయతీ ఎన్నికలు 2024కు సంబంధించిన ముసాయిదా ఫోటో ఓటర్ల, నూతన పోలింగ్ కేంద్రాల జాబితాను గురువారం ఆయా గ్రామపంచాయతీలలో ప్రదర్శించినట్లు మిర్యాలగూడ ఎంపీడీవో శేషగిరిశర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 46 గ్రామపంచాయతీలలో గల 394 వార్డులకు సంబంధించి అసెంబ్లీ ఓటర్ జాబితా 55,180 ఫోటో కూడిన ఓటర్ల జాబితాను మండల పరిషత్ కార్యాలయ నోటీస్ బోర్డ్ పై ప్రదర్శించినట్లు తెలిపారు. అదేవిధంగా దుర్గానగర్, నాన్యా తండలలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వాటిపై అభ్యంతరములుంటే ఆరోజు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు అఖిలపక్ష సమావేశంలోఈనెల 30లోగా ఆధారాలతో కూడా రాతపూర్వకంగా



తెలియజేయాలన్నారు. ఈనెల 31న వాటికి సంబంధించిన క్లెయిమ్స్ అభ్యంతరాలు సూచనలు పరిష్కరించబడతాయన్నారు. ఫోటోతో కూడిన ఓటర్ల, పోలింగ్ కేంద్రాల తుది జాబితా సెప్టెంబర్ 2న విడుదల చేయనున్న ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరిడెంట్ పి. కరుణాకర్ రావు. సీనియర్ అసిస్టెంట్ జమాల్ పాషా. జూనియర్ అసిస్టెంట్ ఫిరోజ్. పంచాయితీ కార్యదర్శి టంగుటూరి శ్రీనివాస్.సిబ్బంది శ్రీనివాసాచారి. పృధ్వి. నారాయణదాసు మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ఉద్యమకారుల హామీలను అమలు చేయాలి

సూర్యాపేట టౌన్, ఆగస్టు 28, ప్రభాతవార్త:



ఉద్యమకారుల కు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఈనెల 30 నుంచి జరిగే సమావేశాల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి లింగయ్య,తెలంగాణ ఉద్యమకారుల జెఏసి జిల్లా అధ్యక్షుడు కోడి సైదులు యాదవ్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ ఉద్యమకారులు 14 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమూల్యమైన సమయాన్ని కేటాయించి స్వరాష్ట్రమే ధ్యేయంగా పనిచేసి రాష్ట్రాన్ని సాధించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసేలా ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యమకారులకు 250 గజాల ఇండ్ల స్థలం, నాలుగు గదుల ఇండ్ల నిర్మాణం, 30 వేల పెన్షన్ సౌకర్యం కల్పించి, ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు అందజేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉద్యమకారులకు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా విద్య, వైద్యం, ఉద్యమకారులకు 20 లక్షల భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధన ఉద్యమంలో సుమారు 1200 మంది అమరులైనారని, అమరులైన కుటుంబాలను గత ప్రభుత్వం ఆదుకోవడంలో విఫలమైందని అన్నారు. ఇప్పటి కైనా తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని పేర్కొన్నారు.

## అన్ని శాఖల సమన్వయంతో వనమహోత్సవాన్ని,విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.

సూర్యాపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త:

సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సమావేశ మందిరం నుండి ఆర్డీవోలు, ఎంపీడీవో లు, మున్సిపల్ కమిషనర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీ ఓలు, ఏపీవోలు, ఫారెస్ట్ ఆఫీసర్ తో వనమహోత్సవం పై వెబ్ఎక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ప్రతి శాఖ నిర్దేశించిన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయాలని, సాంఘిక సంక్షేమ , గిరిజన సంక్షేమ శాఖలు గిరిజన ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లు, కాలేజీలలో, కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో, గురుకుల పాఠశాలలో ఎంపీడీవో ల సమన్వయంతో పూల మొక్కలను, డెకరేషన్ మొక్కలను నాటించాలని, పరిశ్రమల శాఖకు సంబంధించి సిమెంటు పరిశ్రమలలో డీఎఫ్ఓతో కలిసి సిమెంటు ఫ్యాక్టరీ వారితో సమన్వయం చేసుకుని పెద్దగా పెరిగే మొక్కలు నాటించాలని, మైనారిటీ శాఖ సంబంధిత ప్రదేశాలలో జానపహాడ్ దర్గా వంటి దర్శనీయ స్థలాలలోమొక్కలు నాటించడం లేదా ప్లాంటేషన్ చేయించాలని, పోలీస్ శాఖ పోలీస్ స్టేషన్లోని ఖాళీ స్థలాలలో మొక్కలు నాటాలని, సూర్యాపేట మున్సిపాలిటీ లో ఆర్డీవో సమన్వయంతో వారి పరిధిలో కొత్త , పాత రహదారుల్లో మొక్కలు లేనిచోట గుర్తించి మొక్కలు నాటాలని ,అలాగే కేసారం, గాంధీనగర్ లలో మొక్కలు నాటించాలని, తక్కిన మున్సిపాలిటీల పరిధిలో ఖాళీ ప్రదేశాలలో రహదారులకిరువైపుల మొక్కలు నాటించాలని, నీటిపారుదల శాఖ ఎంపీడీవోలతో సమన్వయం చేసుకుని నీటిపారుదల కాలువ గట్ల మీద, చిన్న చిన్న కెనాల్స్ వద్ద, వాటర్ ట్యాంకుల వద్ద మొక్కలు నాటించాలని, ఎంఈఓ లు తమ తమ పరిధిలో గల హై స్కూల్, ప్రైమరీ స్కూల్స్ లో ఖాళీగా ఉన్న ప్రదేశాలలో మొక్కలు నాటించాలని, ఎక్సైజ్ శాఖ తమ పరిధిలో ఉన్న ఎక్సయిజ్ స్టేషన్ ల ఆ ఆరణల్లో మొక్కలు నాటించాలని, దీనికి ప్రతి శాఖ కృషిచేసి వనమహోత్సవాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. తదుపరి కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్లు, సీజనల్ వ్యాధులు, ఎన్ ఆర్ జి ఎస్, గ్రామపంచాయతీ ఎన్నికలపై, అంగన్వాడీలలో త్రాగునీరు, టాయిలెట్స్, పి ఎం ఈ వై పనులపై జిల్లా పరిషత్ సీఈవో వివి అప్పారావు తో కలిసి జిల్లాలోని ఎంపీడీవోలతో వెబ్ఎక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.




## పొంగి పొర్లుతున్న చెక్ డ్యాం

మాడుగులపల్లి, ఆగస్టు 28ప్రభాత వార్త

కల్వల పాలెం గ్రామ పాలేరు వాగుపై నిర్మించిన చెక్ డ్యాం ఇటీవలకురిసినవర్షాలకునిండు కుండలామారి పొంగి పొర్లుతుండడంతో, పరిసర ప్రాంత రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు, దింతో రాబోయే రెండు పంటలకు నీరు సమృద్ధిగా లభించ నుందని, భూగర్భ జలాలు కూడా పెరుగుతాయని ఆశా భావం వ్యక్తం చేతున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో, గ్రామానికి చిరకాల స్వప్నమైన పాలేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం,పాలేరు వాగుపై చెక్ డ్యాం నిర్మాణాలను చేపట్టి గ్రామస్థుల చిరకాల కోరికలను నెరవేర్చినందుకు,మిర్యాలగూడ బిఆర్ఎస్ మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు కు,గ్రామ బిఆర్ఎస్ నాయకులు, రైతులు, గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.

## ఎరువుల కోసం అన్నదాతల బారులు

మోతె,ఆగస్టు 28 ప్రభాతవార్త.



.యూరియా కోసం రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో ఉన్న సొసైటీ వద్ద యూరియా కోసం గురువారం బారులు తీరారు. వర్షాలు అనుకూలంగా రావడంతో రైతులు ఎక్కువ మోతాదులో వరి పంటను సాగు చేసుకోవడం జరిగింది. సిరికొండ సొసైటీ వద్ద 222 బస్తాలు యురియా రావడం జరిగిందని సొసైటీ నిర్వాహకులు తెలిపారు. సొసైటీ వద్ద సుమారు 400 మంది రైతులు లైన్లు కట్టడంతో 222 మందికి యూరియా బస్తాలు అందాయి మిగతావారు సక్రమంగా యూరియా కట్టలు పంపిణీ చేయడం లేదని సొసైటీ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఒక్కొక్క రైతుకు ఒక్క కట్ట చొప్పున యూరియా ఇవ్వడంతో సాగుచేసిన వ్యవసాయానికి సరిపడడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియా కట్టలు ఎక్కడ వస్తున్నాయో తెలుసుకొని సొసైటీల వద్ద నిరీక్షణ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని రైతులు తెలిపారు. ప్రభుత్వం రైతులకు యూరియాను అందించి రైతులను ఆదుకోవాలని కోరారు .మండలంలో 22 ,357 ఎకరాలలో వరి సాగు అవుతుందని దీనికిగాను 2250 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని , ఇప్పటివరకు 1650 మెట్రిక్ టన్నుల యూరియా అందిందని మండల వ్యవసాయ అధికారులు చెప్పున్నారు.

## దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే

జాజిరెడ్డిగూడెం ఆగస్టు ప్రభాతవార్త.

అర్వపల్లి లో కాంగ్రెస్ కార్యకర్త గుడిసె కిరణ్ తండ్రి సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడిసె రామచంద్రు అనారోగ్యంతో మరణించడంతో ఆయన దశ దిన కర్మకి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాయూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వేల్పుల రమేష్ జిల్లా నాయకులు మధుకర్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ భైరబోయిన సైదులు, మహారాజ్, మాజీ ఎంపీటీసీ కనుకు శ్రీను, మనోహర్,, ఎల్లయ్య, సంపత్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



## వరద నివారణ చర్యలు చేపట్టాలి

*హుజూర్ నగర్ టౌన్, ఆగష్టు 28, ప్రభాతవార్త*

: అకాల వర్షం వల్ల నష్టపోతున్న రైతులను బాధితులను ఆదుకొని వరద నివారణ చర్యలు చేపట్టాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ అన్నారు. గురువారం బిజెపి పార్టీ వివిధ మండలాల నాయ కులు వరద ముందస్తు నివారణ చర్య లు చేపట్టాలని కోరుతూ హుజూర్ నగర్ ఆర్డిఓ వి శ్రీనివాసులుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడతెరిపి లే కుండా కురుస్తున్న వర్షాల వల్ల దెబ్బ తిన్న ఇండ్లకు, రైతుల నారుమళ్లకు నష్ట పరిహారంతో పాటు అన్ని రకాల నివారణ చర్యలు అధికారులతో చేప ట్టి వరద వల్ల ఆస్తి, ప్రాణనష్టం వంటి భారీ నష్టాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల వాగులు, కుంటలు, చెరు వులు పెద్ద ఎత్తున పొంగి రహదారులు కొట్టుకుపోవడం జరుగుతుందని పంచాయతీరాజ్, రహదారుల నీటి పారుదల శాఖల అధికారుల తో పర్యవేక్షణ చేయాలని అన్నారు. అలాగే లోతట్టు ప్రాంతాల్లో సహాయక



చర్యలు ముమ్మరం చేయ డంతో పాటు అక్కడివారిని సురక్షి తమైన ప్రాంతాలకు తరలించే విధంగా చర్య లు చేపట్టాలన్నారు. వరద బాధితుల సహాయం కొరకు నియోజకవర్గ కేంద్రం లో హెల్ప్ లైన్ కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారుఈ కార్యక్రమం లో మఠంపల్లి మండల బీజేపీ అధ్యక్షులు వెంకట శివ, గరిడే పల్లి మండల అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు జనిగల శ్రీనివాస్, నర్సింగ్ నాగ సైదులు, మేకపోతుల వీర ప్రసాద్, బల్వంత్ సింగ్, జాల వెంకన్న, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరుల పోరాట ఫలితమే పేదలకు ఉచిత విద్యుత్



*హుజూర్ నగర్ టౌన్, ఆగష్టు 28, ప్రభాత వార్త :*

విద్యుత్ సమస్యలపై పోరాడిన అమరవీరుల త్యాగాల ఫలితమే నేడు తెలంగాణ రాష్ట్రంలో రైతులకు, పేద వర్గాలకు అందిస్తున్న ఉచిత విద్యుత్ పథకమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు అన్నారు. గురువారం హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్మార క భవన్ సిపిఎం కార్యాలయంలో నాయకులు నకినబోయిన శంభయ్య ఆధ్వర్యంలో సిపిఎం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగా రపు పాండు విద్యుత్ పోరాట మృత వీరులు విష్ణువర్ధన్ రెడ్డి, బాల స్వామి, రామకృష్ణ ల చిత్ర పటాలకి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ 2000 సంవత్సరం లో ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో తెలుగు దేశం చంద్రబాబు నాయుడు ప్రభు త్వం ప్రజా, రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రపంచ బ్యాంకు షర తుల్లో భాగంగా విద్యుత్ సంస్కరణ లు అమలు చేసి రైతాంగం పై, పేద ప్రజల పై మోపుతున్న నాటి విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా రాష్ట్రం లో సిపిఎం పార్టీ, ఇతర 9 వామపక్ష పార్టీలు ఆధ్వర్యం లో ఉద్యమాలు చేసి ప్రైవేటీకరణ ఆపివేయాలని, ప్రజలపై విద్యుత్ భారాలు వద్దే వద్దు అంటూ విద్యుత్ పోరాటం చేశామ న్నారు 100 రోజులపాటు ఈ విద్యు త్ ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమం ప్రతి గడపకు తీసుకువెళ్లామన్నారు ఉద్యమంలో భాగంగా చలో హైద రాబాద్ కార్యక్రమంలో వేలాదిమంది ప్రజలు, రైతులు,కార్మికులు పాల్గొనగా వారిపై ప్రభుత్వం పోలీసులను ఉసిగొల్పి ఆగస్టు 28 న బషీర్బాగ్ వద్ద ముగ్గురు అమరులను తుపాకులతో కాల్చి చంపడం జరిగిందన్నారు. అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల లో ప్రజలు తెలుగుదేశం ప్రభుత్వాన్ని నామరూపాలు లేకుండా ఓడించారని ఆయన గుర్తు చేశారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా వినాయక చవితి వేడుకలు

*మఠంపల్లి. ఆగష్టు 28 ప్రభాతవార్త:*

మండల వ్యాప్తంగా వినాయక చవితి వేడుకలను ప్రజలు కన్నుల పండుగగాజరుపుకున్నారుమండల కేంద్రంలోని రామాలయం శౌరి నగర్ రెడ్డి పరివార్ గౌడ సంఘం పరపతి సంఘం దుర్గా నగర్ చింతల చంద్రయ్య బావి, ఆర్యవైశ్య సంఘం వారు ఏర్పాటుచేసిన విగ్రహాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయక చవితి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు బుధవారం పలు విగ్రహాల వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ ృనరసిహ స్వామి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రం నందు బుధవారం వినాయక చవితి పండుగ సందర్భంగా దేవస్థానముకు అనుబంధంగా ఉన్న శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శ్రీ విఘ్నేశ్వరుని ప్రతిష్టింపజేసి దేవాలయ అర్చకులు మార్తి దుర్గాప్రసాద్, మార్తి లక్ష్మీ ృనరసింహమూర్తి వారాలచే ప్రత్యేక పూజలు నిర్వహించబడినవి. తదుపరి భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం జరిగినది.

## వాడ వాడల గణపతి నవరాత్రి ఉత్సవాలు

*నేరేడుచర్ల ఆగష్టు 28 ప్రభాతవార్త*

నేరేడుచర్లమున్సిపాలిటీ ,మండలంలో వాడవాడలో గణపతి నవరాత్రి ఉత్సవాలు బుధవారం నవరాత్రి అత్యంత సంప్రదాయ సిద్ధంగ భక్తిశ్రద్ధలతో వైభవంగా ప్రారంభించారు,ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు గురువారం వినాయక చవితి మండపాల వద్ద పూజా కార్యక్రమాలతో సందడి నెలకొంది. మండపాలు, ఇండ్లలో గణపతి విగ్రహాలను ప్రతిష్టించి అలంక రించారు. విఘ్నేశ్వరుడికి ఉండ్రాళ్ళు, కుడుములు సమర్పించారు

## ఈనెల 29, 30న మండల స్థాయి క్రీడా పోటీలు

*నేరేడుచర్ల ఆగస్ట్ 28 ప్రభాతవార్త*

ఈనెల 29, 30 తేదీలలోఎస్ జిఎఫ్ఐ ఆధ్వర్యంలో నేరేడుచర్లలో ని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి క్రీడల ఎంపిక పోటీలను నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి పుట్లూరి సత్యనారాయణరెడ్డి, ఎస్ జి ఎఫ్ ఐ కార్యదర్శి పి డి యాదగిరి లు బుధవారం తెలిపారు, అండర్ 14,అండర్ 17 బాలికలకు 29న అండర్ 14 అండర్ 17 బాలురకు 30 న కబడ్డీ,వాలీబాల్ కోకో ల నందు పోటీలు నిర్వహించి ఎంపిక చేయనున్నట్లు, అండర్ 14 కు 1 జనవరి 2012 తర్వాత జన్మించిన వారు అర్హులని, అండర్ 17 కు 1 జనవరి 2009 తర్వాత జన్మించిన వారు అర్హుల ని పేర్కొన్నారు, ఈ క్రీడలు పాఠశాలలప్రధానోపాధ్యాయుల సహకారంతో పాఠశాలల పీడీలు ఏసు పాదం అశోక్ శ్రీనివాస్ దీద్దకుంట్ల విజయ్ కుమార్ లతోపాటు పీఈటీలు నిర్వహిస్తారని తెలిపారు

## మేళ్లచెరువు మండలంలో 167 పోలింగ్ కేంద్రాల జాబితా ప్రదర్శన

*మేళ్లచెరువు ఆగష్ట్ 28 ప్రభాతవార్త*

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సాధారణ గ్రామపంచాయితీ ఎన్నికల కార్యక్రమాలలో భాగంగా 16 గ్రామ పంచాయితీల వార్డుల వా రీ ముసాయిదా ఫొటో ఓటర్ల జాబితాలను 167 పోలింగ్ కేంద్రాల పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాలను ప్రదర్శించారు. మేళ్లచెరువు, వెంకటరామా పురం,ఎర్ర రగట్టుతండా,వేపలమాదారం,వెల్లటూరు,హేమ్లతండా,జగ్గుతండా,కప్పలకుం టతండా,దుబ్బతండా,కందిబండ,నల్లబండగూడెం,మంగలికుంటతండా ,రేవూరు,రామాపురం,యతిరాజపురంతండా,రామాంజనేయతండా గ్రామపంచాయితీల కార్యాలయాలలో వార్డులవారీగా ముసాయిదా ఫొటో ఓటర్ల జాబితా లను, 167 పోలింగ్ కేంద్రాల జాబితాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ ఓటర్లకు అభ్యంతరాలు ఏమైనా ఉన్నట్లయితే 30వ తేది సాయంత్రంలోపులో గ్రామ పంచాయితీల కార్యదర్శులకు దరఖాస్తులు అందజేయాలని అన్నారు. వచ్చిన



దరఖాస్తులను విచారిం చిన తర్వాత సెప్టెంబర్ 2వ తేదిన తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని 16 గ్రామ పంచాయతీల పరిధిలో 34,2 87 మంది ఓటర్లు ఉన్నారని, 152 వార్డులు ఉన్నాయని, 167 పోలింగ్ కేంద్రాలను ఎంపిక చేశామని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ,మహ్మద్ అబ్దుల్ ఫరీద్,ఆకాశపు పవన్కుమార్,షేక్ మోసిన ్,గురవారెడ్డి, ఉపేందర్,న ాగేంద్రబ ాబు,రషీద్,రామకృష్ణ,సునిత,వెంకటేశ్వర్లు,శ్యాం కుమార్, దీప్తి,రాజశేఖ రరెడ్డి,మహ్మద్ అబ్దుల్ సుబానీ,గోపిశెట్టి చంద్రకళ,షేక్ అబ్దుల్ రుహమాన్,షేక్ ఇమ్రాన్హతీఫ్చక్రవర్తి,ఈశ్వరమ్మ,అన్ని గ్రామ పంచా యితీల కార్యదర్శులు,మండల పరిషత్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా గణపతి నవరాత్రుల ఉత్సవములు

*మేళ్లచెరువు ఆగష్ట్ 28 ప్రభాతవార్త*



స్థానిక శ్రీవాసవిభవన్ ఆవరణలో బుధవారం, గురువారం శ్రీగణపతిస్వామివారి నవరాత్రుల ఉత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. కొ ప్పురావూరి సుబ్రహ్మణ్యం శైలజ,పూర్ణచంద్రరావు నాగమణి,చంద్రయ్య అంజలి, కలవల రామారావు అరుణ పీటలపై ఆశీనులు కాగా పంచామృత అభిషేకములు, సహస్రనామ అర్చనలు, మంగళ హారతులు, వివిధ పూజా కార్యక్రమాలను వేద పండితులు సుదర్శనం ప్రసాదాచార్యులు జరిపించారు. దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, విశేష అర్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. మండలంలోని అన్ని గ్రామాలలో గల దేవాలయాలలో,పుర వీధులలో,కూడళ్లలో, శ్రీనగర్ కాలనీ, సువర్ణ కాలనీ, ప్రియానగర్ కాలనీలో మేళతాళములతో, భజన కోలాటములతో ఊరేగింపులు, అభిషేకములు, అర్చనలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాకం ాధాకృష్ణవ ూర్తిశర్మ,శివవిష ్ణువర్ధనశర్మ,శివధన ంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్శర్మ,సుదర్శనం ప్రసాదాచారు ్యలు,మోహనకృష్ణమాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రస ాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యు లు,బట్టర్ శేషు,స్వర్ణ యాజివెంకటనారాయణ,వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్కు మారాచార్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయినాధుని పల్లకీ సేవలు

*మేళ్లచెరువు ఆగష్ట్ 28 ప్రభాతవార్త*



స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవలు, అభిషేకములు, అర్చనలు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజన లు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు,ఆరాధనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ , అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రూ.6 లక్షల 42 వేల 880లు రాబడి

*మేళ్లచెరువు ఆగష్ట్ 28 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం భక్తుల కానుకల హుండీ లెక్కింపు జరిగింది. తదుపరి లడ్డు, పులిహోర ప్రసాదములు, కొబ్బరికాయలు, పూలు, పండ్లు, పూజాసామాగ్రి సంవత్సరం కాలంపాటు అమ్ముకునేందుకు హక్కు పొందే బహిరంగ వేలం పాటలు జరిగాయి. హుండీల లెక్కింపు ద్వారా రూ.3 లక్షల 24 వేల 880లు, లడ్డు, పులిహోర ప్రసాదం హక్కుపొందే పాట ద్వారా రూ.1 లక్ష8 వేలు, కొబ్బరికాయలు, పూలు, పండ్లు, పూజాసామాగ్రి అమ్ముకునేందుకు హక్కు పొందే పాటలో రూ.2 లక్షల 10 వేలు మొత్తం మీద ఆలయమునకు రూ.6 లక్షల 42 వేల 880లు రాబడి వచ్చింది. లడ్డు, పులిహోర ప్రసాదములు, కొబ్బరికాయలు, పూలు, పండ్లు, పూజాసామాగ్రి అమ్ముకునేందుకు హక్కు పొందే పాటలో నేరేడుచర్ల మండలం కందులవారిగూడెం గ్రామానికి చెందిన సైదమ్మ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమాలలో దేవాదాయశాఖ అధి కారులు సంతోష్రెడ్డి,నాగెళ్ల శంభిరెడ్డి,చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కొంకపాక శివవిష్ణువర్ధన శర్మ,శివధనుంజయశ ర్మ,కమతంశ్రీనివాసరావు,ఉన్నూరు వెంకటే శ్వర్లు,కూన్రెడ్డి కొండారెడ్డి,లంకెల నర్సింహారెడ్డి,మేళ్లచెరువు మహిళ భక్త బృందం సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ప్రభుత్వ విప్

**ఆలేరు, ఆగస్టు 28, ప్రభాతవార్త:**
రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆలేరుఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు.గురువారం ఆలేరు మార్కెట్ కమిటీ కార్యాల యంలో యాదాద్రి భువనగిరి జిల్లా 2500 మెట్రిక్ టన్నుల రెండు కోట్ల 75 లక్షల నిధులతోనూతన గోదామును శంకుస్థాపన చేసి, భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్ష పాతి అని,ఈ కాలంలో లక్ష రూపాయలు రుణ మాఫీ చేసిన ఘనత రేవంత్‌రెడ్డి సర్కార్ కే దక్కిందని,రైతు భరోసా,కింద ప్రతి ఎకరానికి ఎలాంటి షరతులు లేకుండా 12000 రూపాయ



లను అందించామని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందే విధం గా కృషి చేస్తున్నామని తెలిపారు.రైతులకు ఆలేరు లో సరిపడా యూరియా ఎరువులు అందుబా టులో ఉన్నాయని అన్నారు.అనంతరం హమాలి కార్మికులకు లైసెన్స్ పత్రాలను హమాలీ యూని ఫామ్‌లను అందజేశారు. ముందుగా గత రెండు రోజుల కురుస్తున్న వర్షాలకు గంధమల్ల చెరువు నుండి అలుగు పోస్తుండడంతో పెద్దవాగు ప్రవహి స్తుండడంతో గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పచ్చిపట్ల మదర్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశం, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, డైరెక్టర్ లు సముద్రాల సత్యం,ఎగ్గిడి యాదగిరి,మైసయ్య, రాష్ట్ర ఓబిసి మెంబెర్ ఎగ్గిడి శ్రీశైలం,పట్టణ అధ్య క్షులు ఎంఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కండ్రాజ్ వెంకటేశ్వర్లు,మాజి ఎంపీటీసీ అరె ప్రశాంత్, అంగడి ఆంజనేయులు,అజయ్,జహంగీర్ తదిత రులు పాల్గొన్నారు.

## వికలాంగునికి 50 బస్తాలు సిమెంట్ పంపిణీ


**ఆలేరు ,ఆగస్టు 28, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా తెలంగాణరాష్ట్రం ఆలేరు నియోజకవర్గం ను ముందం జలో ఉంచాలని లక్ష్యంతో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిల య్య అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం పేద కుటుంబాలకు, వికలాంగులకు, లబ్ధిదారులకు త్వరగతిన పూర్తి చేయాలని లక్ష్యంతో మార్నింగ్ వాక్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలన భాగంగా ఇచ్చిన మాట ప్రకారం ఆలేరు మున్సిపల్ 6 వ వార్డు బహదూర్‌పేట కు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుడు బంద్రు నర్సింహులు ఉచితంగా 50 బస్తాల అల్ట్రాటెక్ సూపర్ సిమెంట్ ను వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్ అధ్వర్యంలో గురువారం సిమెంటును పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారుడు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సొంతింటి కల సహకారం అయిందని సంతోషం వ్యక్తం చేశారు. ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అయిలయ్య కు, బహదూర్ పేట కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో వార్డు కాంటెస్ట్ కౌన్సిలర్ అంగడి ఆంజనేయులు, మాజి సర్పంచ్ కుర్ర నర్సింహు లు, సిద్దులు,వట్టిపల్లి సిద్ధిరాజు,ఖమ్మంపల్లి శివకుమార్, గజరాజు ప్రకాష్, బుచ్చయ్య, వస్పరి బాలనర్సయ్య,బాలస్వామి,సంగి రంజిత్,ఎన్ఎస్‌యు ఐ పట్టణ అధ్యక్షులు ఉత పవన్, రాజేష్, దొంతుల లక్ష్మణ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## వీరారెడ్డిపల్లి గ్రామ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ

**తుర్కపల్లి ,ఆగస్టు 28 ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన 25 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఏ ఒక్కరికైనా ఇల్లు గాని ,సంక్షేమ పథకాలు గాని అందివ్వలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 20 నెలలోనే 25 మందికి ఇళ్ల పట్టాలు, 60 మందికి రేషన్ కార్డులు అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్ ,మండల యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్ ,మాజీ ఉపసర్పంచ్ గోపి మనోహర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రాల కనకరాజు ,ఆకుల రాజు, కొంత కనకయ్య, పైసా నాగార్జున, బరిగే వీరయ్య , పరశురాం ,ఇందిరమ్మ ఇండ్ల పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట పట్టణంలో రోడ్డు పనులను త్వరితగతంగా పూర్తిచేయ్యాలి

**యాదగిరిగుట్ట,ఆగస్టు 28, ప్రభాతవార్త:**



పట్టణంలోని ఎస్సీ కాలనీ కి వెళ్ళేటువంటి రోడ్డు పూర్తిగా కుంగి పోయి ప్రమాదకరంగా మారింది.ప్రమాదకరంగా మారిన రోడ్డు కుంగడంతో విద్యుత్ స్తంభాలు పక్కకు ఒరగడం విషయం తెలుసుకున్న పట్టణ అధ్యక్షు డు కర్రె ప్రవీణ్ మరియు బిజెపి కార్యకర్తలు కాలనీవాసులతో అక్కడికి వెళ్లి పరిశీలించారు.వైటిడిఏ కాంట్రాక్టర్లు కమిషన్ కోసం కక్కుర్తి పడి ఇష్ట రాజ్యాంగ ఆ యొక్క అలుగునిర్మానం చేసారని ఆ యొక్క నిర్మాణం కూడా అసంపూర్తంగా చేయడం కాలనీకి వచ్చిపోయేందుకు తీవ్ర ఇబ్బందులు జరుగుతున్నాయి గతంలో ఎన్నోసార్లు ఈ యొక్క రోడ్డు కుంగి పోవడం జరిగింది. అయినా అధికారులు నిమ్మకు నిరెత్తి నట్టు వ్యవహరిస్తున్నారు సుమారు రెండు సంవత్సరాల నుంచి ఇదే విధంగా జరుగుతుందనీ కేవలం తాత్కాలిక పనులు చేసి సరిపెట్టుకుంటున్నారని దీనికి శాశ్వత పరిష్కారం చేయాలని కాలనీ వాసులతో పట్టణంలోని మెయిన్ రోడ్డు బస్టాండ్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశా రు.ఈ యొక్క కార్యక్రమంలో మండలం మాజీ అధ్యక్షులు గుంటుపల్లి సత్యం జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల చంద్రమోళి పట్టణ ప్రధాన కార్యదర్శి జల్ల భానుచందర్ కార్యదర్శి పలుగుల సురేష్ కాలనీవాసులు లక్ష్మీనారాయణ బూడిద శ్రీను బూడిద నరేష్ బూడిద నాకు మచ్చ గిరి అజయ్ శ్రీశైలం వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మందుబాబులకు అడ్డాగా మారిన రైతు వేదికలు

**ఆలేరు, ఆగస్టు 28, ప్రభాతవార్త:**



గత తెలంగాణ ప్రభుత్వంలో ప్రభుత్వ నిధులతో రైతులకు పెద్దపీట వేస్తూ రైతువేదికలు నిర్మించి, రైతు సమస్యలను పరిష్కరించేందుకు సమా వేశాలు ఏర్పాటు చేసుకునేందుకు కృషి చేసిన గత ప్రభుత్వం లు కోట్ల రూపాయలు వెచ్చించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక రైతు వేదికల ను పట్టించ్చి పట్టించుకునే నాధుడే కరువాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామం లో నిర్మించిన రైతు వేదిక ఆలేరు, బహదూర్ పేట, మంతపురి, మూడు గ్రామ లకు రెవెన్యూ క్లస్టర్ గా ఏర్పాటు చేశారు. బుధవారం రాత్రి వేళలో మందుబాబులు తలుపు బద్దలు కొట్టి రైతు వేదికలో కూర్చొని మద్యం సేవించి ఖాళీ బీర్ బాటిల్లను వదిలివేశారు. అవి తాగుబోతులకు అడ్డగా మారాయని రైతులు,ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, స్థానిక అధికారులు ఏ ఓ, ఏ ఈ ఓ, జిల్లా అధికారులు, స్పందించి రైతు వేదికల వద్ద సీసీ కెమెరాలలు ఏర్పాటు చేయాలన్నారు. మండల వ్యవసాయ అధికారి.. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని, ఎలాంటి వస్తువులు పోలేదని . డోర్ నిర్మాణ పనులు చేపిస్తున్నాము అన్నారు.




## మండల ఓటర్ జాబితాను విడుదల చేసిన ఎంపీడీవో

**తుర్కపల్లి ,ఆగస్టు 28, ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ ఎలక్షన్లో 2025 కు సంబంధించిన ఓటర్ జాబితాను గురువారం ఎంపీడీవో లెంకల గీతారెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 33 గ్రామపంచాయతీలో 266 వార్డులకు ఎన్నికల నిర్వహణకై గ్రామపంచాయతీ డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను, ముసాయిదా పోలింగ్ స్టేషన్లో జాబితాను విడుదల చేసినట్టు తెలిపారు. మొత్తం 266 పోలింగ్ స్టేషన్లో 27977 ఓటర్స్ ఉన్నారని, అందులో పురుషులు 13846 ,మహిళలు 14,131 మంది ఉన్నారని అన్నారు. తుర్కపల్లి మండలంలోని 33 గ్రామపంచాయతీల్లో కూడా ఓటర్ లిస్టును విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఈ నెల 28 నుండి 30వ తేదీ వరకు ఓటర్ జాబితా పై,ముసాయిదా పోలింగ్ స్టేషన్ లపై అభ్యంతరాలు ఉంటే ప్రజలు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, కార్యాలయ పర్యవేక్షకులు జే. వినోద్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ జహంగీర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కురారం చెరువును సందర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**రాజాపేట ,ఆగస్టు 28, ప్రభాతవార్త:**



రాజాపేట మండలం కుర్రారం చెరువు కత్వా తెగిపోవటం తో చెరువు కత్వను గురువారం ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గురువారం సందర్శించారు. కుర్రారం గ్రామ చెరువు కత్వాపునః నిర్మాణం 4.4 కోట్ల రూపాయల తో మంజూరు..కాగా తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టి రాబోయే నీటి నిల్వ కోసం అధికారులు, రైతులు శ్రమించాలని బీర్ల అయిలయ్య తెలిపారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేసి కుర్రారం చెరువు కత్వా మరమ్మతులు, శాశ్వత పరిష్కార కోసం మాట్లాడారు.

## ప్రమాద భరితంగా మారిన కుర్రారం కల్వర్టు

**రాజాపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త:**
రాజాపేట మండలం కుర్రారం సమీపంలోని కల్వర్టు కుంగి ప్రమాద భరితంగా మారింది. దీంతో కల్వర్టు పైనుండి ప్రయాణించాలంటే వాహన దారులు భయపడుతున్నారు.ఏ క్షణంలో ఏం జరుగుతుందో అన్న భయం తో ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని కల్వర్టుపై ప్రయాణిస్తున్నారు. నీటి ప్రవాహం వస్తే తప్పకుండా కల్వర్టు కూలిపోతుందని ప్రయాణికులు చెబు తున్నారు.ఈ విషయంపై అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతు న్నారు.మండల కేంద్రమైన రాజాపేట నుండి కుర్రారం గ్రామాన్ని కలిపే రోడ్డు వెంట ఉన్న ఈ కల్వర్టు కూలే పరిస్థితి ఉండడంతో మండల కేంద్రం కు వెళ్లే మార్గం లేకుండా పోతుందనే ఆందోళన కుర్రారం గ్రామ ప్రజల్లో నెలకొంది.

## బంక మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ



*సూర్యాపేట టౌన్, ఆగస్ట్ 28, ప్రభాతవార్త:*

ప్రజలందరికీ సకల సుఖాలు కలగాలని,మంచి పనులకు విఘ్నాలు తొలగిపోయి, అందరికీ విజయాలు సిద్ధించాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీ ౹ ౹కాంత్ ఆకాంక్షి ౹ ౹ంచారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో భూమి రెడ్డి హాస్పిటల్ వద్ద ప్రజలకు మట్టితో చేసిన వినాయకుని విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి బంక మట్టి వినాయకుని విగ్రహాలు, క్లాత్ బ్యాగ్స్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగ్యస్వామ్యం కావాలనే ఉద్దేశంతో ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.పర్యావరణ కాపాడడంలో భాగంగా క్లాత్ బ్యాగును పంపిణీ చేశామని అన్నారు. మట్టి విగ్రహాలు వాడడం వలన వాతావరణ కాలుష్యం తగ్గుతుందని తెలిపారు.ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన విగ్రహాల వలన, నీళ్ల కలుషితమై ఎన్నో జీవరాసుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.చిన్నపిల్లల నుండి పెద్దవాళ్ల వరకు భక్తి శ్రద్ధలతో వినాయకుని పూజిస్తారని తెలిపారు. అనంతరం సూర్యాపేట పట్టణ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఆరవైశ్య ప్రముఖులు కర్నాటి కిషన్, బోమ్మిడి లక్ష్మీ ౹ ౹నారాయణ,రాచర్ల కమలాకర్, తోట శ్యామ్, మిట్టపల్లి రమేష్ మరియు ఆరవైశ్య మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ పన్ను బకాయిలను వేగవంతంగా వసూలు చేయాలి

*సూర్యాపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త*

:గ్రంథాలయ పన్ను బకాయిలను వేగవంతంగా వసూలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అధికారులను ఆదేశించారు.గురువారం సూర్యాపేట పట్టణంలోని జిల్లా గ్రంథాలయ కేంద్రంలో మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ అధికారితో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ పంచాయతీలు, మున్సిపాల్టీలలో గ్రంధాలయ పాత పన్ను బకాయిలు, నూతన పన్నులు వసూలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని



అధికారులను ఆదేశించారు. ఈ సమావేశం లో గ్రంథాలయ కార్యదర్శి బాలమ్మ, డి పి ఓ యాదగిరి,ఆడిటర్ శ్యాం సుందర్ ప్రసాద్,మున్సిపల్ కమిషనర్లు హన్మంతరెడ్డి, రమాదేవి, శ్రీనివాసరెడ్డి, అశోక్ రెడ్డి,మున్వర్ అలీ, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా విడుదల

*నూతనకల్.. ఆగస్టు 28 ప్రభాతవార్త..*



.గ్రామపంచాయతీ వార్డుల వారిగా ఓటర్ జాబితా . పోలింగ్ స్టేషన్లను కేంద్రాలను మండల పరిషత్. గ్రామపంచాయతీ కార్యాలయంలో నోటీస్ బోర్డులపై ప్రచురించినట్లు ఎంపీడీవో సునీత గురువారం తెలిపారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామపంచాయతీలకు గాను 166 వార్డులలో మొత్తం ఓటర్లు 29066 ఓటర్ల గాను 14563 పురుషులు 14503 మహిళ ఓటర్లు ఉన్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ శశికళ పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ముసాయిదా ఓటర్ జాబితా ప్రకటన



*తుంగతుర్తి . ఆగస్టు 28. ప్రభాతవార్త..*

ఎన్నికల దృష్ట్యా మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ముసాయిదా ఓటర్ జాబితాను గురువారం ఎంపీడీవో శేషు కుమార్ ప్రకటించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటించారు .ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 28 నుండి 30 వరకు శ్రీకరించబడతాయని తెలిపారు .తుది ముసాయిదా ఓటర్ జాబితాను సెప్టెంబర్ 2న జిల్లా పంచాయతీ అధికారి ప్రకటిస్తారని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎంపీఓ సందీప్, ,కార్యదర్శి శ్రీనివాస్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగానికి పూర్తిస్థాయిలో యూరియా అందించాలి

*తుంగతుర్తి . ఆగస్టు 28.ప్రభాతవార్త..*

పూర్తిస్థాయిలో యూరియా అందించాలని బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ర్యాలీగా వెళ్లి రైతు సేవ సహకార సంఘం సీఈఓ యాదగిరికి వినతి పత్రం అందించి మాట్లాడుతూ రైతులు వరినాట్లు వేసుకొని యూరియా కోసం పడిగాపులు పడే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలో దాపురించిందని అన్నారు . గతంలో కెసిఆర్ ప్రభుత్వంలోకి రైతులకు కావాల్సినంత యూరియా సరఫరా జరిగిందని నేడు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం వలన రైతాంగానికి వరి నాట్లకు ,పత్తి చేలకు పూర్తిస్థాయిలో యూరియా దొరకడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దొంగరి శ్రీనివాస్ ,గాజుల యాదగిరి ,గుండగాని దుర్గయ్య ,బోయిని భాస్కర్ ,నాగయ్య ,నాగమల్లు ,పూర్ణా నాయక్ ,శ్రీను నాయక్ ,శంకర్ నాయక్ , గోపగాని వెంకన్న ,రాములు నాయక్ ,పోతరాజు ,ప్రవీణ్ ,దాసు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన కమిటీ ఎన్నిక.

*..మోతె ఆగస్టు 28 ప్రభాత వార్త.*



..మండల పరిధిలోని రాంపురం తండాలో గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నూతన గ్రామ కమిటీని గురువారం జిల్లా ఇన్చార్జి బచ్చలకూర వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు జిల్లా నాయకులు రామాంజనేయ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షునిగా బండ్ల రవి,మాదిగ ఎంఎస్పీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా గంట సైదులు మాదిగ లు ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడిగా ఇందిరాల శీను మాదిగ, ఎంఎస్పి ఉపాధ్యక్షుడిగా గంట నాగేశ్వరరావు, ఎంఎస్పి కార్యదర్శిగా గంట రాము మాదిగ, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శిగా గంట వీరయ్య మాదిగ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మోతే ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ మండల అధ్యక్షులు, బైరుపంగు విజయ్ కుమార్ మాదిగ, బొర్రా సునీల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మోతె మండల ప్రధాన కార్యదర్శి గురిజాల వెంకన్నమాదిగ, మండల ఉపాధ్యక్షుడు దైద శ్రవణ్ మాదిగ,అధికార ప్రతినిధి యాతకుప్రభాకర్ మాదిగ, గంట వీరబాబు,మాదిగ ప్రకాష్ మాదిగ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## మళ్లీ మొదలైన మైక్రో ఫైనాన్స్ దందా

*తిరుమలగిరి ఆగస్టు 28 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మున్సిపాలిటీలో మైక్రో ఫైనాన్స్ దందా మళ్లీ మొదలైందని మాల మహానాడు తిరుమలగిరి మండల అధ్యక్షులు గంట సందీప్ ఆరోపించారు ఆయన బుధవారం నాడు విలేకరుల సమావేశంలో మాట్లాడారు కొంతకాలంగా పేద మధ్యతరగతి ప్రజల హార్థిక అవసరాలను ఆసరా చేసుకొని గ్రూపుల వారిగా రుణాలు ఇస్తూ మహిళలు, పురుషులతో గ్రూపులను ఏర్పాటుచేసి వారికి 2 లక్షల నుంచి 5 లక్షల వరకు షూరిటీ లేకుండా రుణాలను ఇస్తున్నారు ప్రాసెసింగ్ డాక్యుమెంటల్ పేరిట 5000 నుండి 6000 వరకు వసూలు చేస్తున్నారు ఈ గ్రూపులలోని ఇద్దరినీ ఫస్ట్ లీడర్, సెకండ్ లీడర్ చేసి వారం పక్షం నెల రోజులకు ఒకసారి కిస్తీలు వసూళ్లు చేస్తున్నారు ఒకరోజు ఆలస్యమైన 50 రూపాయలు జరిమానా వసూలు చేస్తున్నారు. ఒకవేళ రుణాలు కిస్తీలు సకల కాలంలో కట్టకపోతే గ్రూప్ సభ్యులపై ఒత్తిడి తెస్తున్నారు ముందస్తుగా నిర్ణయించిన తేదీ లేదా నిర్ణయిత వారం మైక్రో ఫైనాన్స్ ఏజెంట్ గ్రామానికి చేరుకోగానే లీడర్లు కిస్తీ డబ్బులు వసూలు చేసి వారికి అందిస్తారు పుట్టగొడుగుల ఆఫీసులు సూర్యాపేట,యాదాద్రి భువనగిరి , జనగాం , తొర్రూర్, వరంగల్ పట్టణాలు మండలాలలో గ్రామాలలో పుట్టగొడుగుల్లో మైక్రో ఫైనాన్స్ ఆఫీసులు తెరుస్తున్నారు చాలావరకు మైక్రో ఫైనాన్స్ ఆఫీసుల్లో కొనసాగుతున్నట్టు సమాచారం, ఆఫీసులు ఏర్పాటు చేసుకొని గుట్టు చప్పుడు కాకుండా తన వ్యవహారాలను నిర్వహిస్తున్నారు మైక్రో ఫైనాన్స్ ఏజెంట్లు వేధింపులు భరించలేక ఆత్మహత్యాయత్నం చేసిన వదిలి పెట్టడం లేదు భరించలేక ఊరు వదిలి పట్టణానికి వెళ్తున్నారు ఇలాంటి సంఘటనలు గ్రామాల్లో జరుగుతున్న పరువు పోతుందని భయంతో ఎవరు బయటకు చెప్పుకోవడం లేదు పరువు కోసం కొందరు ఆస్తులు, నగలను అమ్ముకొని మైక్రో ఫైనాన్స్ రుణాలను గుట్టు చప్పుడు కాకుండా చెల్లిస్తున్నారు.

## ఘనంగా అక్కినేని నాగార్జున పుట్టినరోజు వేడుకలు

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 28, ప్రభాతవార్త:*



ప్రముఖ సినీ హీరో అక్కినేని నాగార్జున పుట్టినరోజు వేడుకలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోగురువారం యువ సామ్రాట్ అక్కినేని నాగార్జున ఫ్యాన్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జి నరేందర్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అఖిలభారత చిరంజీవి యువత రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైరు వెంకన్న గౌడ్ చేతుల మీదుగా రోగుల బంధువులకు అల్పాహారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాగార్జున అభిమానులు సమాజ సేవలో ముందుండాలన్నారు. పేదవారికి అల్పాహారం పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మెగాస్టార్, యువ సామ్రాట్, సూపర్ స్టార్,పవర్ స్టార్,అభిమానులు మర్రి రాజశేఖర్,ఎలుగూరి రాంబాబు గౌడ్,నాగరాజు,సూరి,మాస్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే

*నూతనకల్... ఆగస్టు 28 ప్రభాతవార్త.*

. మండల పరిధిలోని మార్చినపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మంద భాస్కర్ కుమార్తె ఉమారాణి ఎంబిబిఎస్ పూర్తిచేసి పీజీ సీటు పొందింది గురువారం తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ ఉమారాణి ఆశీర్వదించి 25 వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో సేవాదళ్ తుంగతుర్తి అధ్యక్షులు పాల్వాయి నాగరాజు గణేష్ తదితరులు పాల్గొన్నారు



# కన్నుల పండగ్గ గణేష్ ఉత్సవాలు ప్రారంభం



చౌటుప్పల్, ఆగస్టు 28 ప్రభాతవార్త

చౌటుప్పల్ ప్రాంతంలో వినాయక చవితి పర్వదినాన్ని బుధవారం కన్నుల పండగ్గ.. భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. వాడ వాడలో గణనాధుల ప్రతిమలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ ఉత్సవాలతో ప్రతి గ్రామంలో సందడి నెలకొంది. చౌటుప్పల్ పట్టణంలో గణేష్ ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. భక్తి శ్రద్దలతో సాంప్రదాయ బద్దంగా పూజలు జరిపారు. తొమ్మిది రోజుల పాటు జరుపు ఉత్సవాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పట్టణంలో 200 విగ్రహాలను ప్రతిష్టించారు. మండల వ్యాప్తంగా 500కు పైగా విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. స్థానిక గాంధీపార్కులో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ విగ్రహానికి వేద పండితు పెద్ది సుధాకర్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు గావించారు. భరత్‌నగర్, శివాజీనగర్, బిసి కాలనీ, మార్కండేయ నగర్, రత్నానగర్, రాంనగర్‌లోని అభ్యుదయ యూత్, విద్యానగర్, రుద్రమాదేవి సంఘం, ఆర్యవైశ్య సంఘం, పాటిమీది భక్తాంజనేయ స్వామి ఆలయంలో, వలిగొండ రోడ్డులోని కెపిఆర్ కానీలో ఏర్పాటు చేసిన గణపతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా రామాలయం ముందు స్నేహా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి చౌటుప్పల్ ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి, సిఐ మన్మదకుమార్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో ఆయా ఉత్సవ కమిటీ అధ్యక్షులు గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి, ప్రతినిధులు తోర్పునూరి మల్లేశంగౌడ్, ఒరగంటి వెంకటేశం, తోర్పునూరి పరమేష్, నిరుడు మురళి, ఆదిమూలం శ్రీనివాస్, పాలకుర్ల లక్ష్మీనారాయణ, చింతల శశిందర్‌రెడ్డి, పాలకుర్ల గణేష్‌గౌడ్, అన్నెమోని శివాజీ, డాకోజు అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ వార్త

## రోగుల పట్ల నిర్లక్ష్యం చేసిన వైద్యులపై చర్యలు తీసుకోవాలి



చౌటుప్పల్, ఆగస్టు 28 ప్రభాతవార్త

రోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి వహిస్తున్న ప్రభుత్వ డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విష జ్వరాలు బారిన పడి అనేక మంది ప్రజలు ఆస్పత్రికి వచ్చిన సమయంలో దూరంగా ఉంచి మందులు వ్రాసి పంపడం సరికాదన్నారు. వైద్యం కోసం మధ్యాహ్నం వచ్చిన రోగులకు వైద్యం అందించకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్న వైద్యులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉడత రామలింగం, కొండూరు వెంకటేశం, రొండి నర్సింహా, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు తదితరులున్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వినాయక మట్టి విగ్రహాలు పంపిణి.

తిరుమలగిరి ఆగస్టు 28ప్రభాతవార్త

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, తిరుమలగిరిలో మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని రక్షి దాం అనే నినాదం తో స్థానిక తిరుమలగిరి, తెలంగాణ చౌరస్తాలో లయన్ డా.మురళీధర్ అధ్యక్షన, లయన్ డా. సురేష్ కుమార్ ఆర్థిక సహకారం తో మట్టి వినాయక విగ్రహాలు ఉచితంగా పంపిణి చేసినారు.ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ సెక్రటరీ లయన్ డా.డి.రమేష్ నాయక్, క్లబ్ ట్రెజరర్ లయన్ బి. సుంధర్,లయన్ ఇమ్మడి వెంకటేశ్వర్లు, లయన్ ఐతే శ్రీనివాస్, లయన్ డా. సురేష్ కుమార్, లయన్ నాగ చారి, లయన్ బుక్క శ్రీనివాస్,రచ్చ రమేష్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## వశిష్ట పాఠశాలలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

తిరుమలగిరి, ఆగస్టు 28 ప్రభాతవార్త.

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని వశిష్ట పాఠశాలలో ఉపాధ్యాయ బృందం వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. హిందూ సంప్రదాయ పద్ధతిలో పూజా కార్యక్రమాలు నిర్వహించి అందరూ సుఖసంతోషాలతో ఉండాలని పూజలు నిర్వహించారు. విద్యతోపాటు ఆధ్యాత్మిక కూడా అవసరమని అందుకనే పాఠశాలల్లో వినాయక చవితి నిర్వహిస్తున్నామని పాఠశాల యాజమాన్యం తెలిపారు ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న ఉపాధ్యాయులకు పేరెంట్స్కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో మొదలైన గణపతి నవరాత్రోత్సవాలు

తిరుమలగిరి ఆగస్టు 28 ప్రభావత వార్త.

రాష్ట్రంలో వినాయక చవితి సంబరాలకు సిద్ధమయ్యారు వినాయక చవితి వచ్చిందంటే చాలు ఊరు వాడంత సంబరాలే, తొమ్మిది రోజులపాటు గణేష్ మండపంలో ఊరు వాడ లో గణపతి బప్పా మోరియా అనే నినాదాల తో మారుమోగుతాయి,వినాయక చవితిని పురస్క రించుకుని బుధవారం నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు గణపతి నవరాత్రోత్స వాలు ఘనంగా నిర్వహిస్తారు.

## నల్లగొండకు ఆర్టీసీ బస్సు సౌకర్యం

తిరుమలగిరి ఆగస్టు 28 ప్రభాతవార్త.




తొర్రూర్ ఆర్టీసీ డిపో నుండి తిరుమలగిరి, మోత్కూర్, నార్కెట్ పల్లి,మీదుగా నల్లగొండకు బస్సు సౌకర్యం కల్పించినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఉదయం 7.30 నిమిషాలకు తొర్రూర్ నుండి బయలుదేరి తిరుమలగిరి, మోత్కూర్ మీదుగా నల్గొండ కు వెళ్తుంది. మరల నల్గొండ నుండి తిరుమలగిరి కి వచ్చి, తిరిగి 1.30 తిరుమలగిరి నుండి నల్గొండకు వెళ్లి, అక్కనుండి మరల నార్కెట్ పల్లి, మోత్కూర్, తిరుమలగిరి ల మీదుగా తొర్రూర్ కు చేరుకుంటుంది.

## తుంగతుర్తి నియోజకవర్గం లో కొలువైన గణనాథులు

తిరుమలగిరి ఆగస్టు 28 ప్రభాతవార్త.



తుంగతుర్తి నియోజకవర్గం లోని వివిధ మండలాలలో మరియు పట్టణ కేంద్రంలోని గ్రామాలలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామాలలో ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో వినాయక చవితి వేడుకలను జరుపుకున్నారు, తిరుమలగిరి పాత గ్రామంలో మరియు వివిధ కాలనీ లో వినాయక చవితి సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసి యువజన సంఘాలు వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు తెలంగాణ చౌరస్తా సమీపంలో వినాయక భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాపాక సోమేశ్ గజ్జి ఉపేందర్ గబ్బెట సంపత్ వెంకన్న వెంకటరెడ్డి వీరప్రసాద్ వినాయక మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో వినాయక చవితి వేడుకలు

నూతనకల్.. ఆగస్ట్ 28 ప్రభాత వార్త.

.. వినాయక చవితి వేడుకలను మండలంలో గురువారం భక్తి శబ్దలతో జరుపుకున్నారు జోరు వానలో వాడ వాడల గణనాథుడు కొలువుదీరాడు భక్తులు తమ ఇండ్లలో గణనాథుని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు కమిటీ లు గణనాథుని విభిన్న రూపాలలో ప్రతిష్టించారు మండపాలను విద్యుత్ దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇష్టమైన వంటకాలను నైవేద్యాలను సమర్పించారు ఈ కార్యక్రమంలో ఆయా కమిటీ సభ్యులు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గణేషుని కి భక్తి శ్రద్దాలతో పూజలు

జాజిరెడ్డిగూడెం ఆగస్టు ప్రభాతవార్త.



వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ప్రజలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇళ్లలో మట్టి విగ్రహాలను ప్రతిష్టించుకుని భక్తిశ్రద్ధలతో లంబోదరుడికి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ రకాల పూలు,విద్యుత్ దీపాల అలంకరణలో మధ్య మండపాలలో గణనాథులు కొలువుదీరారు. వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని పోలీసులు కోరారు. ఈ సందర్భంగా అర్వపల్లి జంక్షన్ లో ప్రతిష్టించిన గణనాధుని సందర్శించిన నాగారం ది. ı. గారు మరియు అర్వపల్లి శీ. ı. గారు సందర్శించి జనానికి మరియు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. మండలంలోని వీధి వీధి కి వినాయసుకుని విగ్రహాలు ప్రతిష్టించి భక్తి పరవశ్యాలతో ఘనంగా జరుపుకొన్నారు

## దండుమల్కాపురంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

చౌటుప్పల్, ఆగస్టు 28 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దేప శ్యామ్‌సుందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుడికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల ప్రజలకు వినాయకుడి కృపా కటాక్షాలు కలగాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ప్రధాన కార్యదర్శి ముదిగొండ మహేష్, కార్యవర్గ సభ్యులు కచర్ల మధుసూదన్, కలగోని వెంటకేశం, మాజీ అధ్యక్షులు మునుకుంట్ల నర్సింహా, పబ్బు శ్రీనివాస్, సీనియర్ సభ్యులు గోపనబోయిన నాగేష్, ఈడ్దుల మస్తాన్‌బాబు, గుండ్ల అశోక్, నెల్లికంటి హరిప్రసాద్; ఈడ్దుల కేశవ్, గుండ్ల అనిల్, ఎల్లంకి సురేష్‌చారి, బుర్ర శివకుమార్, నెల్లికంటి శ్రీకాంత్, గుండ్ల లింగస్వామి, వెంకిరాల శివ, విజయ్, శ్రీకాంత్, చందుపట్ల సాయి, ఎల్లంకి శివ, వంశీదర్, శ్రీకాంత్, నవీన్, బాతరాజు శివకృష్ణ, బాలు, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కలకు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

చౌటుప్పల్, ఆగస్టు 28 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపకల్ పట్టణ ప్రజలు వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలని కమీషనర్ గుత్తా వెంకటరాంరెడ్డి అన్నారు. మున్సిపల్ కమీషనర్ ఆదేశాల మేరకు గురువారం ఊర కుక్కల బెడద నుంచి ప్రజలను రక్షించేందుకు స్వతంత్ర ఎనిమల్ వెల్ఫేర్ సొసైటీ వారి సహకారంతో 29 కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసి వ్యాక్సినేషన్ తర్వాత వదిలేశారు. ఈ కార్యక్రమంలో స్వతంత్ర ఎనిమల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి డాక్యాచేర్స్, పర్యావరణ ఇంజనీర్ రేణుకుమార్, జవాన్ నర్సింహా, సిబ్బంది నర్సింహా, అంజయ్య, నరసింహా తదితరులున్నారు. కాగా అనంతరం మున్సిపల్ కమీషనర్ గుత్తా వెంకటరాంరెడ్డి వినాయక నిమజ్జనం కోసం పెద్దకొండూరు చెరువును సందర్శించి నిమజ్జన ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అర్అండ్‌బి ఎఈ, మేనేజర్ అంజయ్య, ఆర్ఓ శ్రీధర్‌రెడ్డి, హనుమాన్ ప్రసాద్, రేణుకుమార్, పెద్దకొండూరు పంచాయతీ కార్యదర్శి శ్రీశైలం, టిడబ్ల్యూఐలు సంతోష్, సునిల్, జవాన్ అంజయ్య తదితరులున్నారు.

## ఉద్యమకారుల పోస్ట్ కార్డుల ఉద్యమం

రామన్నపేట, ఆగస్టు 28 (ప్రభాతవార్త):

ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో పోస్ట్ కార్డుల ను కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీకి పంపించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ చాంద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, మండల అధ్యక్షుడు నోముల శంకర్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు ప్రభుత్వం ఇస్తానన్న 250 గజాల ఇంటి స్థలాన్ని, అదేవిధంగా జార్ఖండ్ ప్రభుత్వ తరహాలో



ఉద్యమకారులకు 25 వేల పింఛన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు కొండ మల్లేశం, గుండ్లపల్లి బాలయ్య, ఆముద శ్రీనివాస్ మోటే అంజయ్య ,పోత్కాని అశోక్, ఆళ్ళ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు దేహదారుధ్యానికి,మానసికోల్లాసానికి ఉపయోగపడతాయి

రామన్నపేట, ఆగస్టు 28 (ప్రభాతవార్త):



దేహదారుధ్యానికి, మానసికల్లాసానికి ఉపయోగపడతాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రహత్ ఖానం తెలిపారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ పుట్టినరోజు సందర్భంగా గురువారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని వాలీబాల్ క్రీడలో ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల రామన్నపేట, వలిగొండ కళాశాల విద్యార్థులు అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట విద్యార్థులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంటును కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎం రవీందర్ రావు నిర్వహించగా ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాహత్ ఖానం ఈ క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు ఏదో ఒక క్రీడాంశాల్లో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు. ఈ పోటీల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట విద్యార్థులు ప్రథమ బహుమతి కైవసం చేసుకోగా, ప్రభుత్వ జూనియర్ కళాశాల రామన్నపేట విద్యార్థులు ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. అనంతరం ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా మేజర్ ధ్యాన్ చంద్ కు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాహత్ ఖానం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. వెంకటేశ్వరరావు, డాక్టర్ జె .చిన్న బాబు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎం. రవీందర్రావులు నివాళులర్పించారు.

## ఆర్థిక, నిత్యవసర సరుకులు సహాయం



బీబీనగర్, ఆగస్టు 28 (ప్రభాతవార్త):

మండలంలోని జైనపల్లి గ్రామానికి చెందిన గోల్కొండ రాములు ఇటీవల చనిపోయిన ఆయన కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తంతరపల్లి బాలకృష్ణ గౌడ్, దూడల మధు గౌడ్ ఆర్థిక సహాయంతో పాటు నిత్యవసర సరుకులను గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బెజ్జంకి నరేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, మైలారం మహేష్, పొట్ట కరుణాకర్, తంతలపల్లి జయందర్, గౌడ్, సల్ల నవీన్, పొట్ట వెంకటేష్,షానూర్, సల్ల మైసయ్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్యాంసుందర్ రావు జన్మదిన వేడుకలు



బీబీనగర్, ఆగస్టు 28 (ప్రభాతవార్త):

యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపి జిల్లా మాజీ అధ్యక్షులు పి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పి వి శ్యాంసుందర్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కొండమడుగు మెట్టు వద్దగల మంగళ్ళ మైసమ్మ ఆలయం వద్ద. పి ఎన్ కె టీం పొట్ట నవీన్ కుమార్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంబటి తరుణ్ రెడ్డి, పడాల నరసింహారావు, మండల నాయకులు సురకంటి జంగారెడ్డి, దేవరప్పల శ్రీధర్ వెంపటి సుదర్శన్, డికొండ సత్యనారాయణ, కడెం పాండు, సాయి, పొట్ట మహేష్, పొట్ట భాస్కర్, మంచాల లింగస్వామి, ఐలయ్య, వంజాల ప్రవీణ్ గౌడ్, వంగూరు ఉపేందర్, జంపల్లి గణేష్, బరిగెల రవికుమార్, వన్నాల శ్రావణ్, కౌశిక్ పటేల్, పొట్ట రాజు, పొట్ట ప్రవీణ్, వినయ్ లింగం సాయి కృష్ణ, శివ, ఉదయ్, బబ్లు, సాయి, మల్లేష్, భాను బన్నీ తదితరులు పాల్గొన్నారు.


## ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు

ఆత్మకూరు(ఎం), ఆగస్టు 28 (ప్రభాతవార్త):

రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చెరువులు కుంటలు నిండి అలుగు పోస్తున్నాయి. గురువారం వరద ఉధృతం తగ్గకపోవడంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. దాదాపుగా అన్ని చెరువులు, కుంటలు అలుగులు పారుతుండగా.... భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ వాగును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు నుండి మొరిపిరాల, సింగారం, కొరటికల్, పల్లెపాడు, పారుపల్లి గ్రామాలకు వెళ్లే మార్గంలో రెండు కల్వర్టుపై వాగు ప్రవహిస్తుంది. దీంతో ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వర్షం పడితే గ్రామాలకు రహదారి లేక వాగులో కొట్టుకపోయి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయన్నారు. గతంలో 10 సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ఈ ప్రాంత ప్రజల కోసం బ్రిడ్జి నిర్మించి ఆదుకోవాలన ఆలోచన కూడా లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సడక్ యోజన కింద నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వానికి పేరు వస్తుందన ఆలోచనతో కనీసం బ్రిడ్జి కావాలని కోరడం లేదన్నారు.

## ఘనంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వర్ధంతి

గుండాల, ఆగస్టు 28 ప్రభాతవార్త



మండలకేంద్రంలోని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కీ.శే.డా కె. సురేష్ కుమార్ తొలి వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మోడల్ స్కూల్ ప్రారంభమైన నాటి ప్రిన్సిపల్ సురేష్ స గుండాల ప్రజలతో విద్యార్థులతో ఒక ప్రత్యేక బంధం ఏర్పరచుకున్నారు. విద్యారంగం అభివృద్ధికి కృషి చేసి, ప్రతి విద్యార్థిని తన సొంత పిల్లలుగా చూసుకున్నారు. ఈ కార్యక్రమంలో దార సతీష్, ఇర్ఫాన్, పి. ప్రేమ్ కుమార్, మహేష్, జానీ, ఉపేందర్, లింగం తదితరులు పాల్గొని ఆయనకు నివాళులు అర్పించారు.

## కంప్యూటర్ ల్యాబ్ గదికి శంకుస్థాపన

అడ్డగూడూరు, ఆగస్టు 28 (ప్రభాతవార్త):



మండలంలోని కోటమర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు పీఎం శ్రీ పథకం ద్వారా రూ.14.5 లక్షలతో నిర్మించనున్న కంప్యూటర్ ల్యాబ్ కు గురువారం ఎమ్మెల్యే మందుల సామేలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగించుకొని విద్యార్థులు రాణించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో బలోపేతానికి తను కృషి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నర్ర సబిత, ఎంపీడీవో శంకరయ్య, ఎమ్మార్వో శేషగిరిరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జోజి, మార్కెట్ డైరెక్టర్ చిత్తలూరి సోమన్న, నాయకులు ఇటికాల చిరంజీవి,పాశం సత్యనారాయణ,సత్యనారాయణ, కేసరవు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా ముసాయిదా విడుదల

ఆత్మకూరు(ఎం), ఆగస్టు 28 (ప్రభాతవార్త):

గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో కీలకమైన ఓటరు జాబితా ముసాయిదాను ఎంపీడీవో రాములు నాయక్ విడుదల చేశారు. గురువారం ఆత్మకూర్(ఎం) మండలంలోని 23 గ్రామపంచాయతీలలో 192 వార్డులు 25533 మంది ఓటరు జాబితా ముసాయిదాలను ప్రదర్శించారు. గ్రామ పంచాయతీల్లో ప్రదర్శించిన ఓటరు జాబితా ముసాయిదాలలో ఏవైనా పొరపాట్లు, తప్పులు ఉంటే ఈనెల 29వ తేదీనా అభ్యంతరాలను సాయంత్రం ఐదు గంటల వరకు స్వీకరిస్తారని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పద్మావతి, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువతకు జెండర్ ఇక్వాలిటి పై అవగాహన

ఆత్మకూరు(ఎం), ఆగస్టు 28 (ప్రభాతవార్త):

యువతకు జెండర్ ఇక్వాలిటి పై అవగాహన కార్యక్రమంలో భాగంగా బోస్కో సేవ కేంద్రం ఆధ్వర్యంలో వీలీడ్ సంస్థ వారి సౌజన్యంతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలోని తిమ్మాపురం గ్రామంలో యువత జెండర్ ఈక్వాలిటీ ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు యువజన వికాసానికి తీసుకోవాల్సి న చర్యల గురించి బోస్కో సేవ కేంద్ర తెలంగాణ కో ఆర్డినేటర్ అరుకల శిరీష వివరించారు. ఈ సందర్భంగా నీడ్స్ యన్ జీవో వ్యవస్థాపక అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ యువత చదువుతో పాటు జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు. టెక్నాలజీ కి అనుగుణంగా ఉన్న కోర్సులని నేర్చుకున్నట్లయితే జీవితకాలంలో త్వరగా సెటిల్ అయ్యే అవకాశం ఉంటుందన్నారు.



### పాఠశాలల అభివృద్ధికి ఎంఈఓలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

భువనగిరి రూరల్ ఆగస్టు 28 (ప్రభాతవార్త):

పాఠశాలల అభివృద్ధికి మండల విద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి కె. సత్యనారాయణ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా మండల విద్యాధికారుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏడిఎన్. ప్రశాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ వర్క్ అడ్జస్మెంట్ ప్రక్రియను ప్రమోషన్ల తర్వాత ఏర్పడిన ఉపాధ్యాయుల ఖాళీల సంప్రకారం చేసి సెప్టెంబర్ ఒకటవ వతేదీ లోపు జిల్లా కార్యాలయానికి అందజేయాలన్నారు.ఉపాధ్యాయులు లేని పాఠశాల ఉండకూడదని అన్నారు. మధ్యాహ్న భోజనం వివరాలు 1నుండి 8 వతరగతి వరకు వెంటనే అందించాలని,విద్యా సమీక్ష కేంద్రాలు విఎస్ కే యాప్ లో అన్ని వివరాలు అందుబాటులో ఉంటాయని వివరించారు.

## విద్యార్థులకు ప్రోత్సాహక ఆర్థిక సాయం

గుండాల, ఆగస్టు 28 (ప్రభాతవార్త :



మండలంలోని వెల్మజాల గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కీ.శే. పడకంటి రాములు జ్ఞాపకార్థం ఆయన కొడుకు శ్రీనివాస్ ప్రోత్సాహక ఆర్థిక సాయం చేశారు .పదవ తరగతి ఫలితాలలో పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచిన పేరం నితీష్ కుమార్ కు 1016 రూపాయలను, ద్వితీయ స్థానంలో నిలిచిన ధనిరాకుల మహేష్ రూ516 లను బహుమానం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల తరపున శ్రీనివాస్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

# పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలి

## జిల్లా కలెక్టర్

**ఆలేరు, ఆగస్టు 28 ప్రభాతవార్త**

వివిధ అనారోగ్య సమస్యలతో వచ్చే రోగులకు వైద్యులు మెరుగైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. గురువారం ఆలేరు మండలం శారాజీపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన ఆయన, ఆసుపత్రిలో అటెండెన్స్, ఓపి రిజిస్టర్లను తనిఖీ చేసి రోజువారి రోగుల వివరాలు తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు విస్తరిస్తున్న కారణంగా గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి జ్వరాలు గుర్తించిన వెంటనే రోగులను జిల్లా ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించాలన్నారు. అలాగే గత నెలలో జరిగిన నార్మల్ డెలివరీలపై వివరాలు అడిగి



తెలుసుకున్న కలెక్టర్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా చూడాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలతో వైద్యాధికారులు తరచూ మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మండల వైద్యాధికారి డాక్టర్ భార్గవి, హెచ్ ఈ ఓ యాకన్నా, సూపర్వైజర్ మరియమ్మ, స్టాఫ్ నర్స్ పార్వతి, ల్యాబ్ టెక్నీషియన్ సునీల్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళకు లిఫ్ట్ ఇచ్చి.. బంగారం ఆభరణాల చోరీ

**బీబీనగర్, ఆగస్టు 28 ప్రభాతవార్త:**



గుర్తు తెలియని వ్యక్తి మహిళకు బైక్ పై లిఫ్ట్ ఇచ్చి మార్గమధ్యంలో ఆమె ఒంటిపై ఉన్న ఆభరణాలను చోరీకి పాల్పడిన ఘటన మండల పరిధిలోని ఇస్రాయపల్లి కుంటలో చోటుచేసుకుంది. సీఐ ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఇస్రాయపల్లి కుంటకు చెందిన నెల్లుట్ల భారతమ్మ బీబీనగర్ నుండి ఇస్రాయపల్లి కుంటకు నడుచుకుంటూ వెళుతుండగా, ఇదే అతనుగా అదనుగా భావించి గుర్తు తెలియని దుండగుడు తన బైక్ పై వెళుతూ భారతమ్మకు లిఫ్ట్ ఇచ్చి మార్గమధ్యంలో ఒంటిపై ఉన్న ఆరు తులాల బంగారు ఆభరణాలు లాక్కొని పరారయ్యాడు. ఈ క్రమంలో భారతమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన భారతమ్మను ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

## ఉద్యాన పంటల సాగుచేసే రైతులకు రాయితీలు

## జిల్లా ఉద్యాన అధికారి తీగల నాగయ్య

**మునగాల ఆగస్టు 28 ప్రభాతవార్త**

ఉద్యాన పంటలు సాగు చేసే రైతుల కు రాయితీ అందుతుందని ఉద్యానవన శాఖ జిల్లా అధికారి తీగల నాగయ్య అన్నారు. మండల పరిధిలోని మొద్దుల చెరువు లో సాగు చేసిన బంతి తోట ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు కలుపును నివారించుకునేందుకు మల్చింగ్ పేపర్ ఏర్పాటు చేసుకున్నట్లు అయితే ఎకరానికి 8000/ రూపాయలు చొప్పున సబ్సిడీ అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. తక్కువ కాలం లో ఎక్కువ ఆదాయాన్ని అందించే ఉద్యాన పంటలను సాగుచేసి రైతులు అధిక ఆదాయం పొందాలని కోరారు. ఆధిక ఆదాయాన్ని ఇచ్చే పండ్లు కూరగాయలు ఇతర వాణిజ్య, ఉద్యాన పంటల సాగుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నాయని, వివిధ పథకాలకు సంబంధించిన 202526 వార్షిక ప్రణాళికలు రాష్ట్రప్రభుత్వం ఖరారు చేసిందన్నారు. ఆయిల్ పామ్ విస్తరణ పథకం, సమగ్ర ఉద్యాన అభివృద్ధి పథకం, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, సూక్ష్మ నీటి పారుదల పథకం, వెదురు మిషన్ పథకాలకు దరఖాస్తు చేసుకునే రైతులు అధికారులకు దరఖాస్తు చేసుకువాలని




సూచించారు. కొత్త తోటల పెంపకం కొరకు ప్రభుత్వం పెద్ద మొత్తం లో ఐటి రాయితీ అందజేస్తుందని చెప్పారు. పాత మామిడి తోటల పునరుద్ధరణ పథకం కింద రైతులకు ఎకరానికి 9600/ రూపాయలు రాయితీ అందించడం జరుగుతుందన్నారు. రైతులు ప్రభుత్వం అందించే రాయితీలను సద్వినియోగం చేసుకొని ఉద్యాన పంటల సాగు వైపు మొగ్గు చూపాలన్నారు. అనంతరం మాధవరం గ్రామంలో ఉన్న ఆయిల్ పామ్ నర్సరిని సందర్శించారు. మొక్కల పెంపకం లో తీసుకోవలసిన జాగ్రత్త లు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన విస్తరణ అధికారులు రంగు ముత్యం రాజు, యానాల సుధాకర్ రెడ్డి, వంగూరి అనిల్ రైతు వేంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్యనాగార్జునుని బోధనలు ఇప్పటికీ ఆచరణీయాలే!

## చికాగో బౌద్ధాలయంలో ప్రసంగించిన శివనాగిరెడ్డి

**నాగార్జునసాగర్ ప్రభాత వార్త ఆగస్టు 28**

రెండో బుద్ధునిగా కీర్తి గడించి, సా.శ. 12 శతాబ్దాల్లో కృష్ణా తీరంలో శ్రీపర్వత విజయపురిలో (ప్రస్తుత నాగార్జునకొండ)తన జీవిత చివర దశలో నివసించిన ఆచార్య నాగార్జునుడు, తన బోధనలను పొందుపరిచి రచించిన సుహ్రుల్లేఖ, రత్నావళి, మూలమాధ్యమికకారిక, శూన్యతాసప్తతి గ్రంథాలు ఇప్పటి తరానికి ఆచరణీయాలని ప్రముఖ బౌద్ధ పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్, సీఈవో, డా. ఈమని శివనాగిరెడ్డి



అన్నారు. అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో ఇల్లినాయిస్ రాష్ట్రం చికాగోలో 1944లో, రెండో ప్రపంచ యుద్ధ శిబిరాల్లో బంధితులైన జపాన్ అమెరికన్ల పునరావాస సందర్భంగా నిర్మించిన మిడ్ వెస్ట్ అమితాభ బౌద్ధాలయాన్ని గురువారం నాడు సందర్శించిన శివనాగిరెడ్డి, ఆచార్య నాగార్జునుని మధ్యమమార్గం, శూన్యవాదం, నైతిక వర్తన, సచ్ఛీలత, వివేకం, శాశ్వతానందాన్నిచ్చే బుద్ధుని చతురార్య సత్యాలు, ఆర్య అష్టాంగిక మార్గాలను ఆచరిస్తే ప్రస్తుత సమాజంలోని రుగ్మతలను నిర్మూలించవచ్చని తన ప్రసంగంలో వివరించారు. బుద్ధుని బోధనలు, నాగార్జునిని తాత్వికతలను ఈ తరానికి అందించి, బౌద్ధ సంస్కృతిని పరిరక్షి ంచటానికి బుద్ధవనాన్ని నిర్మించటమైందని, దేశంలోనే అతిపెద్దదైన బుద్ధవనాన్ని దేశంలో నుంచి కాక దక్షి ణాసియా, పశ్చిమ దేశాల బౌద్ధ పర్యాటకులు సందర్శిస్తున్నారని శివనాగిరెడ్డి చెప్పారు. అనంతరం చికాగో మిడ్ వెస్ట్ బుద్దిస్ట్ టెంపుల్ ప్రధానాచార్యులు పూజ్య గ్యాదో కోనో వారి ప్రచురణలను శివనాగిరెడ్డికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో చికాగో సాహితీ మిత్రులు సంస్థ కార్యదర్శి జయదేవ్



## ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల

**యాదగిరిగుట్ట ఆగస్టు 28 (ప్రభాతవార్త)**

పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆలేరు నియోజకవర్గం లోని బొమ్మలరామారం మండలం, తుర్కపల్లి , ఆలేరు పట్టణానికి సంబంధించిన 94 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం జరిగింది.

## తలపెట్టిన కార్యాలు నిర్విఘ్నంగా కొనసాగేందుకు దేవుని కృప అవసరం

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ ప్రభాతవార్త. ఆగస్టు 28**



వినాయక చవితి సందర్భంగా ఆమె జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి నల్గొండ జిల్లా కేంద్రంలోని రామాలయంలో ఏర్పాటుచేసిన మొదటి గణేష్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జిల్లా ప్రజలు సుభిక్షంగా, కలిసిమెలిసి సంతోషంగా ఉండేలా వినాయకుడు అందరిని ఆశీర్వదించాలని ఆకాంక్షి ంచారు. ముఖ్యంగా ప్రజలు తలపెట్టిన కార్యాలు ఎలాంటి విఘ్నాలు లేకుండా కొనసాగేందుకు ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండేందుకు దేవుని కృప అవసరమని, వినాయకుడు తన కృపను, కరుణా కటాక్షాలను ప్రజలకు అందించి దీవించాలని వేడుకొన్నారు. జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ జిల్లా ప్రజలలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి ,గణేష్ ఉత్సవ సమితి సెక్రటరీ యాదగిరి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సాగర్‌ను సందర్శించిన 23 దేశాల ప్రతినిధులు

**నాగార్జునసాగర్: ప్రభాతవార్త ఆగస్టు 28**

అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను బుధవారం నాడు 23 దేశాలకు చెందిన 27 మంది ప్రతినిధులు సందర్శించారు. నేపాల్ శ్రీలంక, రష్యా, వియత్నాం ,జింబాబ్వే, నైజీరియా, ఎతోపియా, సౌత్ సూడాన్, టాన్జేనియా, జమైకా, జోర్డాన్ మొదలగు 23 దేశాల ప్రతినిధులు ఈ నెల 15వ తేదీ నుండి హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ లో వీరు వివిధ రంగాలలో నూతన ఆవిష్కరణలు అభివృద్ధి అనే అంశంపై శిక్షణ పొందుతున్నారు. ఈ నెల 30వ తేదీతో ఈ శిక్షణ ముగియనుంది. ఈ శిక్షణలో భాగంగా బుధవారం నాడు టీం కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ ను సందర్శించారు. సాగర్ సందర్శనలో భాగంగా నాగార్జునకొండ ను చేరుకొని అక్కడ పురావస్తు మ్యూజియాన్ని, మాన్యుమెంట్స్ ను సందర్శించారు. అనంతరం నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్ ను, నాగార్జునసాగర్ లో తెలంగాణ టూరిజం నిర్మించిన బుద్ధవనాన్ని సందర్శించారు. బుద్ధ వనం వివరాలకు సంబంధించిన వీడియోని వీక్షి ంచిన అనంతరం మహా స్తూపం లోని ధ్యాన మందిరంలో ధ్యానం చేశారు అనంతరం బుద్ధ చరిత వనం, ధ్యానవనం, స్తూప వనాలను సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడు సత్యనారాయణ నాగార్జున కొండ చారిత్రక విశేషాలను, నాగార్జునసాగర్ ప్రాజెక్టు వివరాలను, బుద్ధవనం విశేషాలను వివరించారు. వీరితోపాటు డి ఆర్ డి ఎ పి డి శేఖర్ రెడ్డి, పెద్దవూర తాసిల్దార్ రఘు, సాగర్ సిఐ శ్రీను నాయక్, సాగర్ డ్యాం ఈ ఈ,,నాగేశ్వరరావు,ఎ ఇ కృష్ణయ్య బుద్ధవనం అధికారులు శాసన, రవిచంద్ర, రెవెన్యూ ప్రోటోకాల్ ఆఫీసర్ దండా శ్రీనివాస్ రెడ్డి, సాగర్ ఎస్ ఐ ముత్తయ్య, ఎస్ పి ఎఫ్ ఎస్ ఐ రఘు తదితరులు ఉన్నారు.